18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
సోమవారం | 13 జనవరి 2025 | పేజీలు 10

భోగి శుభాకాంక్షలు




# ఇళ్లకు నేచురల్ గ్యాస్ పంపిణీ ప్రారంభం

**ప్రారంభించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కలెక్టర్ వెంకటేశ్వర్, ఎమ్మెల్యే పులివర్తి నాని**



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:**

తిరుపతి రూరల్ మండలం పరిధిలోని తిరుచానూరు పంచాయతీలో ఏ.జీ అండ్ పీ కంపెనీకి సంబంధించి వాళ్ళు ఇళ్ళకు పైప్‌లైన్ ద్వారా నేచురల్‌గ్యాస్ సరఫరా చేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఏజీఅండ్‌పీ కంపెనీగా పిలిచే అట్లాంటిక్ గల్ఫ్ అండ్ పసిఫిడ్ కంపెనీ తిరుచానూరు ప్రాంతంలో ఏడాదిగా ఇక్వకు వంట గ్యాస్ పైప్‌లైన్ ద్వారా సరఫరా చేసే ప్రాజెక్టును చేపట్టింది. ఇప్పటి వరకూ వంట గ్యాస్ లిక్విఫైడ్ పెట్రోలియం గ్యాస్ (ఎల్‌పీజి)రూపంలో సిలిండర్

మిగతా 2లో







## టీటీడీ ఇన్‌ఛార్జ్ చీఫ్ విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ ఆఫీసర్‌గా ఎస్పీ

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:**

చిత్తూరు జిల్లా ఎస్పీ వి.ఎన్.మణికంఠ చందోలు ఆదివారం మధ్యాహ్నం తిరుపతి తిరుమల దేవస్థానం పరిపాలన భవనం తిరుపతిలో ఇన్‌చార్జ్ చీఫ్ విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ



ఆఫీసర్‌గా బాధ్యతలు తీసుకున్నారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర డిజిపి ద్వారకా తిరుమల రావు చిత్తూరు జిల్లా ఎస్పీ వి.ఎన్.మణికంఠ చందోలుని ఇన్‌ఛార్జ్ టిటిడి చీఫ్ విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ ఆఫీసర్‌గా నియమించారు.




# రాష్ట్రాన్ని గ్రీన్, క్లీన్ ఎనర్జీ హబ్‌గా తీర్చిదిద్దుతాం

- కాలుష్యరహిత ఇంధన వాడకం ప్రోత్సహిద్దాం
- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు
- తిరుపతి జిల్లా తిరుచానూరులో డొమెస్టిక్ పైప్‌లైన్ సహజ వాయు సరఫరా ప్రారంభం
- సిఎన్జి ఆధారిత వాహనాల ర్యాలీని జెండా ఊపి ప్రారంభించిన రాష్ట్ర ముఖ్యమంత్రి
- గాజులమండ్యం సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ (సిజిడి), సిఎన్జి స్కిల్ డెవలప్మెంట్ సెంటర్‌ను ప్రారంభించిన రాష్ట్ర ముఖ్యమంత్రి
- శాలిడ్ వేస్ట్ సేకరణ కోసం సిఎన్జి వాణిజ్య వాహనాల(ఎల్సివి)ను తిరుపతి నగర మునిసిపల్ కమిషనర్‌కు అందజేసిన ముఖ్యమంత్రి
- నెల్లూరులో ఎజిఅండ్‌పి, థింక్ గ్యాస్ ఎల్‌సిఎన్‌జి స్టేషన్‌కు శంఖుస్థాపన చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని క్లీన్, గ్రీన్ ఎనర్జీ హబ్‌గా దిద్దుతామని, కాలుష్యరహిత ఇంధన వాడకం ప్రోత్సహిద్దామని, రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించి యువతకు ఉపాధి అవకాశాలు మెండుగా అందేలా చర్యలు చేపడుతున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం స్థానిక తిరుపతి హెూటల్ తాజ్ నందు ఎజీ అండ్ పి ప్రథమ్ - థింక్ గ్యాస్ వారిచే ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొని ముందుగా సిఎన్జి వాహనాల ర్యాలీని జెండా ఊపి ముఖ్యమంత్రి ప్రారంభించారు. అనంతరం జపనీస్ పారిశ్రామికవేత్తలతో సమావేశమయ్యారు. అనంతరం ఏజీ ఎంపీ అండ్ పి ప్రథమ్ -థింక్ గ్యాస్ వారు ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యమంత్రి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఇంధన రంగంలో దేశంలోని అతిపెద్ద ప్రైవేట్ సంస్థల్లో ఒకటైన




మిగతా 8లో




## భోగభాగ్యాలను ఇచ్చే భోగి పండుగ

వివరాలు 5లో



## పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

**గూడూరు, మేజర్‌న్యూస్:** గూడూరు అర్బన్ మండల పరిధిలో బీజేపీ బోపేతానికి నాయకులందరూ సమన్వయంతో పని చేయాలని పార్టీ అధ్యక్షులు కె.దయాకర్ పేర్కొన్నారు. రాష్ట్ర బిజెపి ప్రధాన కార్యదర్శి సన్నారెడ్డి దయాకర్ రెడ్డి సూచన మేరకు పార్టీ బూత్ అధ్యక్షులు, నాయకులను సమన్వయం చేసు కుంటూ పార్టీ బలోపేతానికి కృషి చేయనున్నట్లు తెలిపారు. పార్టీ సంస్థా గత ఎన్నికల్లో



భాగంగా గూడూరు అర్బన్ మాజీ మండలాధ్యక్షుడు బాలకృష్ణ నాయుడు, పట్టణ ఓబీ సీ ప్రధాన కార్యదర్శి శివతో కలిసి నాయుడుపేటలోని రాష్ట్ర ప్రధాకార్యదర్శి ఎస్.దయాకర్‌రెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి బోగి,సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

## ఏపీ బీసీ యువజన సంఘం రాష్ట్ర జనరల్ సెక్రటరీగా ఉదయ్ కుమార్‌యాదవ్

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ బిసి యువజన సంఘం రాష్ట్ర జనరల్ సెక్రటరీగా



గత 20సంవత్సరాల నుండి బీసీ కార్యక్రమాల్లో పాల్గొంటూ ఆర్ కృష్ణయ్య అడుగు జడలో నడుస్తూ అనేక ఉద్యమాలలో ర్యాలీలో పాల్గొన్న శ్రీకాళహస్తి నియోజకవర్గం కు చెందిన బోలిగల ఉదయ్ కుమార్ యాదవ్ నియమితులయ్యారు. తిరుపతిలో జరిగిన కార్యక్రమంలో జాతీయ బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య ఉదయ్ కుమార్ యాదవ్‌కు నియామక పత్రం అందజేశారు. ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ బి.సి యువజన సంఘాన్ని పటిష్టం చేయాలని ఆయనకు సూచించారు. బిసి లందరు సంగటితంగా ఉండాలని, రాజ్యాదికారం కోసం పోరాడాలన్నారు. బోలిగల ఉదయ్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ తనను నియమించిన జాతీయ బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు-పార్లమెంటు సభ్యులు ఆర్.కృష్ణయ్యకి బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై. నాగేశ్వర రావుకి, రాష్ట్ర ఇంచార్జి మా అక్క యలగాల నుకాలమ్మకి, అల్ ఇండియా సెక్రటరీ జనరల్ అంగిరేకుల అధిసెషుకి, రాష్ట్ర యువజన సంఘం అధ్యక్షులు లద్దిక్ మల్లేష్‌కి కృతజ్ఞతలు తెలిపారు.

## మండల ప్రజలకు భోగి, సంక్రాంతి శుభాకాంక్షలు

### జడ్పిటిసి సభ్యులు గుంటమడుగు రవీంద్ర రాజు

**ఓజిలి, మేజర్‌న్యూస్:** ప్రజలంతా భోగభాగ్యాలు, సుఖ సంతోషాలు, సిరిసంపదలతో వర్ధిల్లాలని పంట పొలాల నుంచి ధాన్యం ఇంటికి చేరిన సమయంలో చేసుకునే పండగే భోగి,సంక్రాంతి, కనుమ అని, నమ్ముకున్న భూతల్లికి రైతు కృతజ్ఞతలు తెలిపే పండుగే భోగి సంక్రాంతి కనుమ అని ఓజిలి మండల ప్రజలకు అధికారులకు ప్రజాప్రతినిధులకు వైఎస్ఆర్ సీపీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు, నూతన సంవత్సరం, భోగి, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఓజిలి మండల జడ్పిటిసి సభ్యులు గుంటమడుగు రవీంద్ర రాజు.భోగి మంటలు, రంగవల్లులు, హరిదాసుల కీర్తనలు,




గంగిరెద్దుల ఆటలు, గాలిపటాల కోలాహలం, కళకళలాడే పచ్చనిపైర్లుప్రతి ఇంటిలో సంక్రాంతి సంబరాలను అంబరాన్నంటేలా ఆనందంగా జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. భోగి సంక్రాంతి, కనుమ,పల్లెల పండుగ, రైతుల పండుగ, మన అక్కచెల్లెమ్మల పండుగ మొత్తంగా మన సంస్కృతిని, సంప్రదాయాలను చాటిచెప్పే అచ్చ తెలుగు పండుగ అని అభివర్ణించారు.భోగి, సంక్రాంతి, కనుమ పండుగలను ప్రతి గ్రామంలో ప్రతి కుటుంబం సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నట్టు ఆయన తెలిపారు. భోగి మంటలు, రంగవల్లులు, హరిదాసుల కీర్తనలు, గంగిరెద్దుల ఆటలు, గాలిపటాల కోలాహలం, కళకళలాడే పచ్చనిపైర్లు గ్రామాలకు సంక్రాంతి శోభను తీసుకువస్తాయని పేర్కొన్నారు. అలాగే.. ఈ మకర సంక్రాంతి ప్రజల జీవితాల్లో ప్రతి ఇంటిలో ఆనందాల సిరులు వెల్లివిరియాలని ఆకాంక్షిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## మండల ప్రజలకు భోగి శుభాకాంక్షలు

### తేదేపా మండల అధ్యక్షులు గుజ్జులపూడి విజయ్ కుమార్ నాయుడు

**ఓజిలి, మేజర్‌న్యూస్:** మండల ప్రజలకు, అధికారులకు ప్రజాప్రతినిధులకు, తెలుగుదేశం



పార్టీ నాయకులకు, కార్యకర్తలకు,అభిమానులకు, తెలుగు దేశం పార్టీ మండల అధ్యక్షులు గుజ్జులపూడి విజయ్ కుమార్ నాయుడు భోగి శుభాకాంక్షలు తెలిపారు. పాత నిర్బంధపు చీకట్లను రూపుమాపే కొత్త కాంతులు ఇంటింటా వెల్లివిరియాలని ఆశాభావం వ్యక్తం చేశారు. సూర్యుడి కొత్త ప్రయాణం కొత్త మార్పుకు నాంది పలకాలని, ఎమ్మెల్యే డాక్టర్ నెలవలవిజయశ్రీ మాజీ ఎంపీ డాక్టర్ నెలవల సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో మండలం మంతటా సంక్షేమంతో పాటు అభివృద్ధి వెలుగులు విరజిమ్మాలన్నారు. భోగ భాగ్యాలను అందించే భోగి కొత్త కాంతులు తెచ్చే సంక్రాంతి.. కనుమ పండుగలు.. అందరూ ఆనందంగా జరుపుకోవాలని మనసారా ఆకాంక్షించారు. సీఎం నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కూటమి పాలనలో రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తుందని ప్రజలంచ సంతోషంగా జీవిస్తున్నారని స్వేచ్ఛా సౌభాగ్యాలతో ప్రజలు సంతోషంగా పండుగ సంబురాలు జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

## ఇళ్లకు నేచురల్ గ్యాస్ పంపిణీ ప్రారంభం

(మొదటిపేజీ తరువాయి)

ద్వారా పంపిణీ చేస్తున్న సంగతి తెలిసిందే. అయితే ఇప్పుడు ఏ.జీ అండ్ పీ కంపెనీ నేచురల్ గ్యాస్ పైప్‌లైన్ ద్వారా నేరుగా ఇళ్లకు సరఫరా చేయనుంది. ఇప్పటి వరకూ తిరుచానూరు పంచాయతీలో సుమారు 2వేల ఇళ్లకు సరఫరా చేసేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్టు సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఆదివారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తిరుచానూరు పంచాయతీ పరిధిలో బనియన్ ప్యాక్టరీ సమీపంలోని శరవణ అనే వ్యక్తి ఇంటికి ఏ.జీ అండ్ పీ కంపెనీ ద్వారా నేచురల్ గ్యాస్‌ను ప్రారంభించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్, స్థానిక ఎమ్మెల్యే పులివర్తి నాని, సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.ఏ.జీ అండ్ పీ కంపెనీ ద్వారా ప్రతి ఇంటికి నేచురల్ గ్యాస్ ఇవ్వాలని ఉద్దేశంతో ఈరోజు చంద్రగిరి నియోజకవర్గం తిరుపతి రూరల్ మండలం పరిధిలోని తిరుచానూరులో ఏ.జీ అండ్ పి కంపెనీ ద్వారా నేచురల్ గ్యాస్‌ను పంపిణీ చేయడం జరిగింది. ఏ.జీ అండ్ పి కంపెనీ



ద్వారా ప్రతి ఇంటికి నేచురల్ గ్యాస్ చేయాలని ఉద్దేశంతో తిరుచానూరు పంచాయతీని పైలెట్ ప్రాజెక్టుగా రాష్ట్ర ప్రభుత్వం ఎంపిక చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు బట్టలు పంపిణీ




**గూడూరు, మేజర్‌న్యూస్:** సింహపురి రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా గిద్దలూరు సులోచనమ్మ జ్ఞాపకార్థం పురపాలక సంఘ కార్మికులకు బట్టలు పంపిణీ చేశారు. ఆదివారం ఉదయం కుమారుడు గిద్దలూరు రాధాకృష్ణారెడ్డి ఆర్థిక సహకారంతో వందమంది పారిశుద్ధ్య కార్మికులకు నూతన వస్త్రములు ఇవ్వడం జరిగింది. చేవూరు విజయ మోహన్ రెడ్డి మాట్లాడుతూ రెడ్డి సంఘం కేవలం రెడ్లకే గాక అన్ని వర్గాలకు సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమ నిర్వాహకులు రాధాకృష్ణారెడ్డి మాట్లాడుతూ మా తల్లి సులోచనమ్మ జ్ఞాపకార్థం ఈ కార్యక్రమం తలపెట్టానని, దానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం అధ్యక్షులు శ్రీకిరెడ్డి మధురెడ్డి, ప్రధానకార్యదర్శి పేట వెంకటకృష్ణారెడ్డి, సంఘ ఉపాధ్యక్షులు బత్తల సుబ్బారెడ్డి, దశరథ రామిరెడ్డి, కొత్తపల్లి సనత్ కుమార్ రెడ్డి, ధనుంజయ రెడ్డి, మండి శ్రీనివాసుల రెడ్డి, సుమతిరెడ్డి, కలికి జనార్ధన్ రెడ్డి, ఆమంచర్ల భాస్కర్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, ప్రజేంద్ర రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, నిరంజన్ రెడ్డి, పులగం సురేష్ రెడ్డి, వాసిరెడ్డి హరికృష్ణ రెడ్డి, దేవరం రవీందర్ రెడ్డి, ఉదయ్ రెడ్డిలు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటా ఆనందాలు వెల్లివిరియాలి

**నాయుడుపేట, మేజర్ న్యూస్:** భోగి పండుగ ప్రతి అంట ఆనందంగా జరుపుకోవాలని భోగిమంచి సందేశాన్నిచ్చే పండుగ అని నాయుడు పేట మండల ప్రజలందరికీ మంచి ఆరోగ్యం, శ్రేయస్సు చేకూరాలని అరిష్టాలు తొలగి ప్రతి ఇంటా ఆనందాలు వెరివియాలని భోగి పండుగ సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డికి, జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డికి, సూళ్లూరుపేట మాజీ శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్యకి, అధికారులకు, ప్రజాప్రతినిధులకు, వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు, నాయుడుపేట మండల ప్రజలకు నాయుడుపేట వైకాపా మండల అధ్యక్షులు ఓట్టూరు కిషోర్ యాదవ్ భోగి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. 'ప్రతికూల ఆలోచనలు వదిలి, సానుకూల దృక్పథాన్ని పెంపొందించుకోవాలనే సందేశాన్నిచ్చే ఈ పండుగ ప్రజలందరి జీవితాల్లోకి నూతన కాంతులను తీసుకు రావాలని ఆయన తెలిపారు.



ఈ ప్రత్యేక పండుగ మన సమాజంలో ఆనందమయ స్ఫూర్తిని పెంపొందింపజేయుగాక. అందరికీ మంచి ఆరోగ్యం, శ్రేయస్సు చేకూరాలని ప్రార్థిస్తున్నానన్నారు. జనులందరి జీవితాల్లోని అరిష్టాలు తొలగిపోయి, ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు రావాలని ఆయన తెలిపారు. మన సంస్కృతి సంప్రదాయాలకు, సొంత గ్రామాలపై మమకారానికి, వ్యవసాయానికి, రైతులకు మనమంతా ఇచ్చే గౌరవానికి ప్రతీక సంక్రాంతి. భోగి మంటలు, రంగవల్లులు, పండుగ తెచ్చే సంబరాలతో ప్రతి ఇంటా ఆనందాలు వెల్లివిరి యాలని మనస్ఫూర్తిగా ఆ భగవంతుని ప్రార్థిస్తున్నట్లు నాయుడుపేట ప్రజలందరికీ భోగి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. తనపై నమ్మకం ఉంచి నాయుడు పేట మండల అధ్యక్షుడిగా అవకాశం కల్పించిన మా అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డికి, మాజీ శాసన సభ్యులు కిలివేటి సంజీవయ్యకు, జిల్లా అధ్యక్షుడు కాకాని గోవర్ధన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలి యజేశారు.మండలంలో పార్టీ బలోపేతానికి మరింతగా కృషి చేస్తానని తెలియజేశారు.

## జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళ ప్రధాన కార్యదర్శిగా హేమావతి

**చిత్తూరు బ్యూరో, మేజర్‌న్యూస్:** జాతీయ బిసి సంక్షేమ సంఘం ఆంధ్ర రాష్ట్ర మహిళ ప్రధాన కార్యదర్శిగా నల్లాటూర్ హేమావతిని నియమిస్తూ జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు మరియు ఎంపీ రాజ్యసభ ఆర్ కృష్ణయ్య ఆదేశాలు జారీ చేసినట్లు జాతీయ బీసీ సంక్షేమ సంఘం దక్షిణాది రాష్ట్రాల ఇంచార్జ్ షణ్ముగం తెలిపారు. ఈ మేరకు ఆదివారం స్థానిక బీసీ సంక్షేమసంఘం కార్యాలయంలో నల్లాటూర్ హేమావతికి జాతీయ అధ్యక్షులు కృష్ణయ్య జారీ చేసిన నియామకపు పత్రాన్ని అందించారు. షణ్ముగం మాట్లాడుతూ జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య ఆధ్వర్యంలో బీసీ సంక్షేమ అభివృద్ధికి అందరూ కృషి చేస్తున్నామన్నారు, బీసీ సంక్షేమ సంఘంలో విశిష్టసేవలు అందించిన నల్లటూరు హేమావతిని గుర్తించి ఆమెను రాష్ట్ర మహిళా విభాగ ప్రధాన కార్యదర్శిగా నియమించామన్నారు. రాష్ట్ర మహిళా విభాగ ప్రధాన కార్యదర్శి హేమాటవతి మాట్లాడుతూ బీసీల నవ పోరాట గాంధీ తమ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య తనపై నమ్మకం ఉంచి ఇచ్చిన ఈ అవకాశాన్ని వమ్ము చేయకుండా రాష్ట్రంలో బీసీల అభ్యున్నతి కోసం తన వంతు కృషి చేస్తానని అదేవిధంగా తనకు ఈ పదవి రావడానికి సహకరించిన బీసీ సంక్షేమ సంఘం దక్షిణాది రాష్ట్రాల ఇన్చార్జ్ షణ్ముగం, బీసీ రాష్ట్ర నాయకులకు తన కృతజ్ఞతలు



కూడా తెలియజేశారు. రాష్ట్రంలో బీసీ మహిళల సమస్యలపై పోరాడుతానన్నారు. ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు బీసీల పక్షపాతి అని రాష్ట్రంలో ఏ మహిళకు ఏ కష్టం వచ్చినా తక్షణం చలించిపోయే మహోన్నత వ్యక్తి అన్నారు. ఆయన ఆధ్వర్యంలో బీసీ మహిళ ఆర్థికంగా ఎదగడం తథ్యమన్నారు. ప్రధాని నరేంద్రమోడీ సైతం అన్ని సంక్షేమ కేంద్ర పథకాలలో మహి ళలకు సముచిత న్యాయం కల్పిస్తూ మహిళలను అన్ని విధాల ఆదుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు నాగేంద్ర, మహిళా నాయకులు గిరిజ, రమా, ప్రియ, సెల్వి, హర్షవర్ధన్, మాస్టర్ హరి గణేష్ పాల్గొన్నారు.

## క్రికెట్ జెర్సీలు ఆవిష్కరించిన ఎమ్మెల్యే

**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** బెస్ట్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే టోర్నమెంట్ జెర్సీలను ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్‌కుమార్ ఆవిష్కరించారు.



ఎమ్మెల్యే మాట్లాడుతూ బెస్ట్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 16, 17, 18తేదిలలో జరుగు క్రికెట్ టోర్నమెంట్ టీ షర్ట్ ఆవిష్కరించడం ఎంతో శుభపరిణామన్నారు. సంక్రాంతి సంబరాల్లో భాగంగా పని ఒత్తిడిలకులోనై ఉన్న ఉద్యోగస్తులకు ఆటవిడుపు కోసం ఈ టోర్నమెంట్ నిర్వహిస్తున్నారు. గూడూరు డివిజన్లో ఉన్న రెవెన్యూ, పోలీస్, ఎలక్ట్రికల్, మున్సిపల్, డాక్టర్స్, లాయర్స్, ఆర్టీఓ, ఎంపీడీఓ, ఎలక్ట్రానిక్ మీడియా, ప్రింట్ మీడియా అండ్ వాకర్స్ టీం ఈ టోర్నమెంట్ పాల్గొంటారన్నారు.

## పూర్వ విద్యార్థులు సమ్మేళనం

**తిరుపతి, మేజర్‌న్యూస్:** తిరుపతి శ్రీ వెంకటేశ్వర ఆర్ట్స్ కళాశాలలో 2001- 04 సంవత్సరం



చదువుకున్న విద్యార్థులు ఆదివారం కళాశాలలో విద్యార్థులు సమ్మేళనం నిర్వహించారు. 20 సంవత్సరాల తర్వాత కళాశాలలో చదువుకున్న, పూర్వ విద్యార్థులందరూ జిల్లాల నుండి, దేశ విదేశాల నుండి రావడం జరిగింది. ముందుగా ఏర్పాటు చేసిన సమావేశంలో కళాశాల యాజమాన్యాన్ని సన్మానించారు. అనంతరం పూర్వ విద్యార్థులందరూ తమను తాము పరిచయం చేసుకొని, వృత్తి, వ్యాపారాలు, ఉద్యోగాలు గురించి చర్చించుకోవడం జరిగింది. అలాగే పూర్వవిద్యార్థుల మాట్లాడుతూ చదువుకున్న కళాశాలకు, సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలు చేపట్టాలన్నారు. అనంతరం మిత్రులందరికీ సరదాగా కలిసి భోజనాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రస్తుత ప్రిన్సిపల్ వేణుగోపాల్ రెడ్డి, కామర్స్ హెచ్ఓడి, మల్లికార్జున రావు, అల్యూమిని అసోసియేషన్ ఉపాధ్యక్షులు అజ్మల్ భాష, లెక్చరర్ వెంకటరత్నం పాల్గొన్నారు.

## తాళమ్మను దర్శించుకున్న ఎమ్మెల్యే

**గూడూరు, మేజర్‌న్యూస్:** గూడూరు గ్రామశక్తి అమ్మవారు తాళమ్మను ఎంఎల్ఏ డాక్టర్ పాశం సునీల్ కుమార్ దర్శించుకున్నారు.



సంక్రాంతి పర్వదినాల్లో మొదటిదైన బోగి నాడు తాళమ్మవారు ఊరేగింపు నిర్వహిస్తారు. అర్ధరాత్రి బోగి వేసిన తర్వాత ప్రారంభమయ్యే ఊరేగింపు పట్టణ వీధుల్లో విహరించి రేపు సాయంత్రంకు గుడికి చేరుతుంది. ఎంఎల్ఏ మాట్లాడుతూ గ్రామశక్తి తాళమ్మ ఊరేగింపులో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. ఆలయంలో ఎంఎల్ఏకి నిర్వాహకులు తీర్థప్రసాదాలు అందచేశారు. ఆలయ ధర్మకర్తలు చిట్టెం శ్రీనివాసగౌడ్, నిర్వాహకులు, భక్తులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## గోదాదేవికి పసుపుతో నీరాటోత్సవం



**నగరి, మేజర్‌న్యూస్:** నగరిలో కొలువై ఉన్న ప్రసన్న వీరాంజనేయ స్వామి వారి ఆలయంలో గోదాదేవి శ్రీకృష్ణ కళ్యాణోత్సవం సోమవారం పురస్కరించుకొని భక్తులు పసుసు కొమ్ములను దంచి పసుపు ముద్దగా చేసుకొని భక్తులు నెత్తిపై పెట్టుకొని శివాలయం నుండి ఊరేగింపుగా కరియమణిక్య స్వామి వారి ఆలయంలో చేరుకుంటారు. అనంతరం సాయంత్రం గోదాదేవికి నిరాటోత్సవం నిర్వహిస్తారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

**గుడిపాల, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని స్థానిక సివిఎన్ఆర్ కళాశాల 2010-2011వ సంవత్సరంలో విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు ఆదివారం కళాశాలలో కలుసుకున్నారు. 14సంవత్సరాల ముందు తాము చదువుకుంటున్నప్పుడు ఏర్పడ్డ తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు ప్రస్తుతం ఎక్కడెక్కడో ఏఏ స్థాయిలో



ఉన్నప్పటికీ ఒకటిగా కలుసుకోవడం ఆనందంగా ఉన్నట్లు విద్యార్థులుతెలిపారు. అనంతరం కళాశాల అధినేత లోకేష్‌ను సన్మానించి జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ రామచంద్ర పూర్వపు అధ్యాపకులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా వివేకానంద జయంతి

**తిరుపతి, మేజర్‌న్యూస్:** తిరుపతిలోని రుయా హాస్పిటల్ ఆవరణలో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా బీసీ జాతీయ సంఘం ప్రధాన కార్యదర్శి జగన్నాథం పాల్గొన్నారు తిరుపతిలోని ప్రముఖులు, అభయ హస్త గోవింద సేవ మండలి సంబంధించిన వివేకానంద



ఆచరణలో పాల్గొంటున్న వారందరూ కలిసి జయంతి చేయడం జరిగినది ముఖ్యంగా ఎస్వీ యూనివర్సిటీ విద్యార్థులు పాల్గొన్నారు. వివేకానంద యొక్క సూత్రాలను పాటించి అతని ఆచరణలో నడుచుకోవాలన్నారు.

## ప్రగతి వార్షికోత్సవంలో ఎమ్మెల్యే

**గూడూరు, మేజర్‌న్యూస్:** సేవా కార్యక్రమాలకు ప్రగతి సంస్థ కేంద్ర బిందువుగా మారుతోందని ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్‌కుమార్ పేర్కొన్నారు. ఆదివారం సంస్థ 5వ వార్షికోత్సవం ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే వార్షికోత్సవకేకును కట్ చేసి అనంతరం సంక్రాంతి పండుగ వాతావరణంలో నిర్వహించిన మహిళలకు ముగ్గులు పోటీలలో గెలుపొందిన మొదటి 10మందికి బహుమతులు అందించడం జరిగింది. ఆరు వసంతంలోకి అడుగుపెడుతున్న శుభ సందర్భంగా సంస్థకు జీతంలో లక్ష రూపాయలు విరాళంగా ప్రకటించారు. సంస్థ అధ్యక్షులు చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రగతి సేవాసంస్థ స్థాపించినప్పటి నుండి నేటి వరకు వెనుదండగా ఉండి మమ్మల్ని ముందుకు నడుపుతున్న ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్‌కుమార్, మాకు సహకరించిన దాతలు అందరికీ కృతజ్ఞతలు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బండి ధనుంజయ రెడ్డి, జాయింట్ సెక్రెటరీ సుబ్రహ్మణ్యం, ట్రెజరీ కాటూరి శ్రీనివాసులు, శ్రీచైతన్య స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాసులు ప్రగతి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## కోడి పందేలు, పేకాట నిర్వహిస్తే చర్యలు తప్పవు: ఎస్ఐ

**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** సంక్రాంతి పండగ సందర్భంగా కోడి పందేలు, పేకాట నిర్వహిస్తే చర్యలు తప్పవని ఎస్ఐ చిన్న బలరామయ్య చెప్పారు. ఆదివారం మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ మండల ప్రజలకు, ప్రజాప్రతినిధులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసిన ఆయన సంక్రాంతి పండగ రోజుల్లో సాంప్రదాయ క్రీడల పేరుతో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. కోడి పందేలు, పేకాట ఆటలపై డబ్బు పెట్టి ఆడడం ప్రజల జీవితాలను



నాశనం చేస్తుందన్నారు. అసాంఘిక కార్యకలాపాలలో పాల్గొనే వారిని ఎలాంటి పరిస్థితులలో ఉపేక్షించేదిలేదన్నారు. మండలంలో ఎవరైనా కోడిపందేలు నిర్వహించిన వారికి ఆశ్రయం కల్పించిన వారిపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. యువత ఇలాంటి చర్యలకు పాల్పడకుండా ముందు జాగ్రత్త తీసుకోవాలని కోరారు. ఎక్కడైనా కోడి పందేలు, జూదం,ఇతర అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తే ఫోన్ నెంబర్ 9440796354కు సమాచారం తెలియజేయాలన్నారు.

## సుబ్రమణ్యంకు ఆర్థిక సాయం

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని ఏటవాకిలి పంచాయతీ ప్రసన్నయ్య గారి పల్లి భూ రీ సర్వేలో భూమి వివాదంలో ఇరువర్గాల మధ్య జరిగిన గొడవ లోజనసేన కార్యకర్త మోపూరి సుబ్రహ్మణ్యం కత్తిపోటుకు గురి కావడంతో ఆయన పరిస్థితి విషమం కావడంతో ఆయనను కుటుంబ సభ్యులు వేలూరు సిఎంసి వైద్యశాలకు తరలించారు. అందులో భాగంగా ఆయన వైద్య సేవల ఖర్చుల నిమిత్తం పట్టణంలోని బలిజ సంఘం కమిటీ నాయకులు, కార్యకర్తలు 22,650 వారి కుటుంబ సభ్యులకు ఇచ్చారు. బలిజ కమిటీ సభ్యులు మాట్లాడుతూ జనసేన కార్యకర్త తొందరగా కోలు కోవాలని ఆ భగవంతుని కోరుకుంటున్నాన్నారు. ఆయన పార్టీలో క్రియాశీల సభ్యునిగాపనిచేస్తూ పార్టీ బలోపేతం కోసం ఎంతో కృషి చేయడం జరిగిందన్నారు. అలాంటి వ్యక్తిని కాపాడుకునే బాధ్యత మాకు ఉంది. కాబట్టి మేము సంఘం తరపున అతనికి ఆర్థికసాయం చేశామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి పగడాల రమణ టిడిపి మండల ప్రధాన కార్యదర్శి మోపూరి మోహన్ రెడ్డి పాల్గొన్నారు.





## ఆర్.ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

**చిల్లకూరు, మేజర్‌న్యూస్:** చిల్లకూరు మండలంలోని చేడిమాల గ్రామంలో రాజినేని రామానాయుడు చారిటబుల్ ట్రస్టు అధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. వివేకానంద జయంతి సందర్భంగా రక్తదాన శిబిరంను నిర్వహించారు. ఈ శిబిరంలో యువత,స్థానికులతో పాటు ట్రస్టు ప్రతినిధులు పాల్గొని రక్తదానం చేశారు. అలాగే సంక్రాంతి పండుగ సందర్భంగా పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. ట్రస్టు వ్యవస్థాపకులు రాజినేని శ్రీనివాసులు నాయుడు మాట్లాడుతూ ప్రతి ఏడాది సంక్రాంతి పండుగ సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు ఏర్పాటు చేస్తామన్నారు. వివేకానందుడి జయంతి సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశామని తెలిపారు.పేదలకు చేయూత అందించడమే తమ ట్రస్టు ముఖ్య ఉద్దేశ్యమని ఆయన వివరించారు. ఇంకా మరికొందరు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సహ వ్యవస్థాపకులు శిరీష, ట్రస్టు ప్రతినిధులు పిచ్చయ్య నాయుడు, రామయ్య నాయుడు, శ్యాంప్రసాద్ నాయుడు, వెంకటేశ్వర్లు నాయుడు పాల్గొన్నారు.

## వైద్యశాలలో పారిశుద్ధ్య సిబ్బందికి నిత్యావసరాలు పంపిణీ

**గూడూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని ప్రభుత్వ ప్రాంతీయ వైద్యశాలలో రాజనేని రామానాయుడు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య సిబ్బంది నిత్యావసరాలు పంపిణీ చేశారు. ఆదివారం ఉదయం వైద్యశాలలోని శానిటేషన్ సిబ్బందికి ట్రస్ట్ వ్యవస్థాపక అధినేత రాజనేని శ్రీనివాసులు నాయుడు చేతులమీదుగా రాజనేని వారి సంక్రాంతి కానుక బియ్యం బస్తా, ప్రొవిజన్స్‌తో పాటు బట్టలను అందజేశారు. ఆయన మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులకు అండదండగా నిలుస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కార్యదర్శి రామయ్య. డాక్టర్ హెలెన్. వెంకటేశ్వర్లు నాయుడు. ట్రస్ట్ సభ్యులు బాబు. భాస్కర్. చంద్రయ్య హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

**రక్తదాన శిబిరం...** చేడిమాల గ్రామంలో రాజినేని రామానాయుడు చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. వివేకానంద జయంతి సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో యువత, స్థానికులతో పాటు ట్రస్టు వ్యవస్థాపకులు శ్రీనివాసులునాయుడు దంపతులు ప్రతినిధులు పాల్గొని రక్తదానం చేశారు. సంక్రాంతి పండుగ సందర్భంగా పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. ట్రస్టు వ్యవస్థాపకులు రాజినేని శ్రీనివాసులు నాయుడు మాట్లాడుతూ ప్రతి ఏడాది సంక్రాంతి పండుగ సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు ఏర్పాటు చేస్తామన్నారు. పేదలకు చేయూత అందించడమే తమ ట్రస్టు ముఖ్య ఉద్దేశ్యమని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సహవ్యవస్థాపకులు శిరీష, ట్రస్టు ప్రతినిధులు పిచ్చయ్య నాయుడు, రామయ్య, శ్యాం ప్రసాద్, వెంకటేశ్వర్లు నాయుడు పాల్గొన్నారు.



## శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం స్కిట్

# కళాశాలను పున ప్రారంభించండి

**– మంత్రి నారా లోకేష్‌కు శ్రీకాళహస్తీ శాసన సభ్యులు వినత పత్రం**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం స్కిట్ కళాశాలను జేఎన్టీయూ ద్వారా పున ప్రారంభించాలని ఆంధ్ర ప్రదేశ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కి శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదివారం వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ శ్రీకాళహస్తి నియోజకవర్గంలో రాష్ట్రంలో ఆంధ్ర ప్రదేశ్ ఎండోమెంట్ ద్వారా నడుపుతున్న ఏకైక కళాశాల స్కిట్ ఇంజనీరింగ్ కళాశాలని గతంలో వైసీపీ ప్రభుత్వం ఈ కళాశాలను ప్రైవేట్ పరం చేయాలనీ చూశారు. బొజ్జల గోపాల కృష్ణారెడ్డికి మానస పుత్రిక అయిన ఈ కళాశాలను వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రారంభించాలని నారా లోకేష్‌ని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి కోరారు. దీనిపై స్పందించిన మంత్రి కళాశాల ప్రారంభించడానికి అన్ని విధాల కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది అని శ్రీకాళహస్తి శాసన సభ్యులు తెలిపారు.




## నేడు కాళహస్తీశ్వరునికి ప్రత్యేక అభిషేకాలు : ఈఓ

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామివారి జన్మ నక్షత్రమైన ఆరుద్ర నక్ష త్రం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక అభిషేకం జరుగుతుంది అని శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ఈఓ టీ బాపిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం నటరాజ స్వామి ఆలయం ముందర నటరాజ స్వామి, శివకామ సుందరిల అభిషేకానికి కలశ ప్రతిష్ఠ. కలశ పూజ అనంతరం పలు రకాలు పూజా ద్రవ్యాలతో శ్రీస్వామి అమ్మవార్లకు విశేష అభిషేకం నిర్వహించిన అనంతరం అఖండ దీపారాధన చేసి శ్రీ స్వామి అమ్మవార్లను పురవీధులలో గ్రామోత్సవం జరుగును. ఉదయం 10.00 గంటలకు శ్రీ జ్ఞానప్రసూనాంబ అమ్మవారికి పలు పూజాద్రవ్యాలతో ఉష్ణాభిషేకం, వేడినీళ్ల అభిషేకం జరిగిన తరువాత శ్రీకాళహస్తీశ్వర స్వామి వారికి కూడా పలు పూజాద్రవ్యాలతో వేడినీళ్ల అభిషేకం నిర్వహిస్తారు. సాయంత్రం అరికట్ల ఉత్సవం జరుగును. అభిషేకాలు నాలుగు కాలములు దేవస్థానం చే నిర్వహించబడును అని తెలిపారు.



## నేడు పిజిఆర్ఎస్ కార్యక్రమం రద్దు

**– ఎస్పీ మణికంఠ చందోలు**



**చిత్తూరు క్రైమ్, మేజర్‌న్యూస్:** నేడు భోగి పండుగ సందర్భంగా ప్రభుత్వ సెలవు రోజు కావడంతో జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంను రద్దు చేస్తున్నట్లు చిత్తూరు జిల్లా ఎస్పీ వి.ఎన్. మణికంఠ చందోలు ఒక ప్రకటనలో తెలియజేశారు. కావున ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని కోరారు.

## శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో భోగి మంటలు



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ యూనియన్ ప్రెసిడెంట్ వై కోటేశ్వర బాబు. ప్రధాన కార్యదర్శి పోలూరు హరీష్ రాయల్ అధ్వరంలో ఆదివారం సాయంత్రం శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్ కార్యాలయంలో భోగి మంటలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు పాల్గొన్నారు.




## మిస్ గ్లోబల్ ఏషియన్ 2025 విన్నర్‌గా "భావన రెడ్డి చిన్నతంబు"

**తిరుపతి బ్యూరో,మేజర్ న్యూస్ :** మలేషియాలో జరిగిన మిస్ గ్లోబల్ ఏషియన్ 2025 విజేతగా తిరుపతి జిల్లా ,చంద్రగిరికి చెందిన గోపిక్రిష్ణా, లక్ష్మీ దంపతుల కుమార్తె "భావన రెడ్డి చిన్నతంబు" కిరీటాన్ని కైవసం చేసుకున్నారు. 40 దేశాలకు చెందిన యువతులతో పోటీపడి ఇండియా తరపున విన్నర్‌గా నిలిచిన భావన రెడ్డి చిన్నతంబుకి చంద్రగిరి ప్రముఖులు ఆమెకు ఘన స్వాగతం పలికారు.

# ఘనంగా సంక్రాంతి ముందస్తు వేడుకలు

**చిత్తూరు అర్బన్ మేజర్ న్యూస్ :** జిల్లా రచయితల సంఘం, కేశవరెడ్డి మెమోరియల్ ఫౌండేషన్ సంయుక్తంగా ఆదివారం స్థానిక నాగయ్య కళాక్షేత్రంలో సంక్రాంతి ముందస్తు వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్, చూడ చైర్మన్ కటారి హేమలత ముఖ్య అతిథులుగా పాల్గొని వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన వారికి సేవా పురస్కారాలు అందజేశారు. ముందుగా స్థానిక గాంధీ విగ్రహం నుండి గంగిరెద్దుల మేళాలతో, కోలాటం ,గొబ్బి పాటలు, హరిదాసులు వివిధ కళారూపాల కళా ప్రదర్శనలతో నాగయ్య కళాక్షేత్రం వరకు ఊరేగింపు నిర్వహించారు.ప్రముఖ పారిశ్రామికవేత్త మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణ నన్ మనవడు ఈ కార్యక్రమంలో పాల్గొని సంక్రాంతి విశిష్టతను తెలియజేశారు. చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ రచయితలు ,కళాకారులు , గాయకులు వివిధ రంగాల ప్రతినిధులకు ముందస్తుగా సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. మహిళలతో కోలాటం ఆడి ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రామలక్ష్మి, సౌమిని రెడ్డి, పార్థసారథి నాయుడు ,శ్యామలాదేవి భాస్కర్ రెడ్డి మునుస్వామి వి కే మోహన్ తులసి నాదం నాయుడు, యం.ఆర్. అరుణకుమారి, శ్రీనివాసు మూర్తి, సీఎం చంద్రశేఖర్ అశోక్ కుమార్, త్యాగరాజు నాయుడు ,నరేంద్ర కుమార్, ప్రేమ , కోదండ రెడ్డి ,అరుణ శివప్రసాద్ మునిరత్నం రెడ్డి,డాక్టర్ గంగాధరం,వెంకటేశ్వర రెడ్డి, డాక్టర్ ప్రభాకర్ రావు ,డాక్టర్ రజిని, రమేష్ బాబు, పిఎం కృష్ణంరాజు, డాక్టర్ మధుసూదన రెడ్డి, కోటేశ్వరరావు, డాక్టర్ పద్మావతి డాక్టర్స్ శివ నాగరాజు యువ శ్రీ మురళి కలకట రెడ్డప్ప డాక్టర్ ఉషారాణి డాక్టర్ నారాయణస్వామి కవులు రచయితలు కళాకారులు పాల్గొన్నారు.



## సూళ్లూరుపేటకు కొత్త అందాలు

**– డివైడర్ మధ్య మొక్కలతో పచ్చదనం**

**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** సూళ్లూరుపేట మున్సిపాలిటీ వారు పట్టణం లోని జి ఎన్ టి రోడ్ మధ్య ఉన్న డివైడర్ల పైన మొక్కలు నాటి పచ్చదనంతో పట్టణానికి కొత్త శోభను తీసుకువస్తున్నారు, ఆదివారం హోలీ క్రాస్ జంక్షన్ దగ్గర నుండి చెంగాళమ్మ ఆలయం వరకు డివైడర్ల మధ్య మొక్కలు నటించే పనులను మొదలు పెట్టారు, మునిసిపల్ చైర్మన్ దబ్బల శ్రీమంత్ రెడ్డి మరియు పాలక మండలి సభ్యుల సహకారం తో కమిషనర్ చిన్నయ్య పర్యవేక్షణలో డివైడర్ల మధ్య మొక్కలు నాటే పనులను చేయిస్తున్నారు.



## స్వామి అమ్మవార్ల విడిది మండపాలు పూర్తి చేసినందుకు ఎమ్మెల్యే బొజ్జలకి ధన్యవాదాలు

**– దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** తల్లి జ్ఞాన ప్రసూనాంబ సమేత వాయు లింగేశ్వర స్వామి దివ్య క్షేత్రంలో గిరిప్రదక్షిణ సందర్భంగా స్వామి అమ్మవార్ల విడిది కోసం గత ప్రభుత్వంలో బియ్యపు మధుసూదన్ రెడ్డి ఎమ్మెల్యేగా శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ఉన్నప్పుడు ధర్మకర్తల మండలి తీర్మానంతో 9 విడిది మండపాలకు ఒక్కొక్క మండపానికి 16 లక్షలు 50 వేలతో ఆమోదం తెలిపింది. టెండర్లు ప్రక్రియ పూర్తి చేసి వర్క్ ఆర్డర్లు ఇవ్వడం వర్క్ పారభించారు. మూడు విడిది మండపాలు పూర్తి చేసి మిగతా మండపాలను పిల్లర్స్ స్థాయికి నిర్మించారు. తర్వాత ఎన్నికలు రావడం ఎన్నికల ప్రక్రియ అయిపోవడం ఎన్నికల జరిగిన తర్వాత కూడా ప్రభుత్వం మారిన తర్వాత నాలుగు నెలలు కాలం విడిది మండపాలు పనులు పునః ప్రారంభం కాకపోవడంతో అక్టోబర్ 10వ తేదీ ప్రతి విడిది మండపాన్ని వెళ్లి పరిశీలించి అక్కడినుంచి అధికారులకు అందరికీ కూడా దేవస్థానం ఈఓకి ఇంజనీరింగ్ శాఖ అధికారులకు విజ్ఞప్తి చేసుకుంటే 90 రోజులు లోపు ఈ రోజు అన్ని విడిది మండపాలు పూర్తి చేసినందుకు ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి దేవస్థానం ఈఓ, ఇంజనీరింగ్ శాఖ ఈఈ, డిఈ, ఏఈ, వర్క్ ఇన్స్పెక్టర్లకు శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ అంజూర్ తారక శ్రీనివాసులు ధన్యవాదాలు తెలిపారు. ఇంజనీర్ శాఖ అధికారులు సమన్వయంతో పూర్తి చేసిన కాంట్రాక్టర్లకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అదేవి ధంగా ఎమ్మెల్యే బొజ్జల కూడా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. సంక్రాంతి పర్వదినాన 15 వతేదీ గిరిప్రదక్షిణలో స్వామి అమ్మ వాళ్లని విడిది మండపాలలో పూజలు జరిపించినందుకు సహకరించినందుకు ప్రతి ఒక్కరూ కూడా పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేసుకుంటూ తెలియజేశారు. అదేవిధంగా ప్రతి విడిది మంటపం దగ్గర తాగునీటి సౌకర్యం కోసం గత గత పాలకమండలి సమావేశంలో ప్రతి మంటపాలు దగ్గర చేతి బోరును వేసే విధంగా తీర్మానం చేశారు. దానికి సంబంధించిన ఎస్టిమేషన్ టెక్నికల్ శాంక్షన్ జరిగింది అని తెలియజేశారు. వాటిని పరిగణంలోకి తీసుకోవాల్సిందిగా తెలియజేస్తున్నాను అదేవిధంగా ప్రతి విడిది మండపాలు వద్ద సోలార్ లైట్లు ఏర్పాటు చేయాల్సిందిగా దేవస్థానం అధికారులను కోరారు.



## ప్రతిభావంతులైన విద్యార్థులను అభినందించిన సీఎం



**కుప్పం, మేజర్‌న్యూస్:** ఇంటర్మీడియట్‌లో మొదటి సంవత్సరం పరీక్షల్లో రాష్ట్రస్థాయిలో అత్యున్నత ప్రతిభ కనపరచి అత్యధిక మార్కులు సాధించిన ప్రభుత్వ వృత్తి విద్య జూనియర్ కళాశాల విద్యార్థుల ను ముఖ్యమంత్రి, చంద్రబాబునాయుడు అభినందించారు. కుప్పం ప్రభుత్వ వృత్తి విద్యా కళాశాలలో మొదటి సంవత్సరం పరీక్షలలో ఓఏ గ్రూప్‌కు చెందిన విద్యార్థినిలు రాష్ట్రస్థాయిలో అత్యధిక మార్కులను సాధించి మన కుప్పం పేరు ప్రఖ్యాతలను రాష్ట్రస్థాయిలో చాటారు.మొదటి సంవత్సరం ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షల్లో 500 గాను లలితా రాణి 493 ,తబసం 492, వి . సుష్మిత 491, జి పూజ 490, వి సుష్మిత 487 మార్కులతో రాష్ట్ర స్థాయిలో మార్కుల ప్రభంజనాన్ని సృష్టించారు.ఈ సందర్భంగా ఇటీవల కుప్పం పర్యటనకు వచ్చిన మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దగ్గర విద్యార్థులు ఆశీస్సులు తీసుకున్నారు.అదేవిధంగా ముఖ్యమంత్రి ప్రతి ఒక్కరిని పిలిచి వారిని ఆశీర్వదించి సంతోషం వ్యక్తం చేసి మున్ముందుకు మీ భవిష్యత్తు చదువులకు సహాయపడతానని భరోసా ఇచ్చారు. విద్యార్థులు ఇటీవల ప్రవేశపెట్టిన డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని పేద విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందని అందుకు సీఎంకి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్య అధికారి సయ్యద్ మౌలా , జిల్లా ఏజీఎంఒ లోహిత్ , ,ప్రిన్సిపాల్ జ్యోతి స్వరణ్ , అధ్యాపకులు జగదీష్ బాబు తదితరులు విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## యువతే దేశ భవిత :హెచ్.ఎం కేశవులు




**కార్వేటి నగరం మేజర్‌న్యూస్:** మండలంలోని డిఎం పురం పంచాయతీలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కేశవులు స్వామి వివేకానంద వేషధారణతో యువతే దేశ భవిత అంటూ విద్యార్థుల్లో వివేక స్ఫూర్తివచనాలు నింపారు.భారత దేశ ఔన్నత్యాన్ని ప్రపంచ వ్యాపితం జేసిన యువత స్ఫూర్తి ప్రదాత స్వామి వివేకానంద జయంతి జాతీయ యువజనదినోత్సవం డీ.ఎం.పురం ఉన్నత పాఠశాలలో ఆదివారం గణంగా నిర్వహించారు.ఇనుప కండరాలు, ఉక్కు నరాలు, వజ్ర సంకల్పం ఉన్న యువత ఈ దేశానికి వెన్నెముక అంటూ వివేకానంద జీవిత విశేషాలను సర్వమత మహాసభలలోని స్వామీజీ సనాతన ధర్మ గొప్పతనాన్ని తెలిపిన విధానం విద్యార్థులకు వివరించారు.సుస్థిర భవిష్యత్తు కోసం యువత,స్థితిస్థాపకత, బాధ్యతతో దేశాన్ని రూపొందించడం నేటి యువత బాధ్యత అంటూ పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ త్యాగరాజు విద్యార్థుల్లో ప్రేరణ నింపారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు రంజిత్ కుమార్,బొబ్బిలి రెడ్డి,యూత్ లీడర్ విజయ్ కుమార్,గ్రామస్తులు పాల్గొన్నారు.

## వేణుగోపాల స్వామి ఆలయాన్ని దర్శించుకున్న చిత్తూరు డిఎస్పీ




**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటినగర్‌లో వెలిసిన శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి ఆలయాన్ని చిత్తూరు డిఎస్పి విజయ శేఖర్ దంపతులు ఆలయాన్ని దర్శించుకున్నారు. ఆయనకు దేవస్థాన అధికారులు సన్మానించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు, ఆలయ అధికారి సురేష్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

## గుర్తు తెలియని శవానికి అంత్యక్రియలు



**కుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని గుల్లేపల్లి సమీపంలో వారం రోజుల కితం గుర్తు తెలియని వ్యక్తి రైలు కిందపడి మృతి చెందడం జరిగింది. మృత్తిడి ఆచూకీకి కుప్పం రైల్వే పోలీసులు విచారణ జరుపగా మృతుడి వివరాలు లభ్యం కాకపోవడంతో గత వారం రోజుల నుండి కుప్పం ప్రభుత్వాసుపత్రి మార్చురీ నందు శవం ఉంచారు. రైల్వే హెడ్ కానిస్టేబుల్ రమేష్, కానిస్టేబుల్ సుబ్రమణి ఈ విషయం డికెపల్లి మాజీ సర్పంచ్ మణికి తెలపగా.. ఆయన మానవతా దృకృథంతో సొంత ఖర్చులతో శనివారం రోజు అంత్యక్రియలు నిర్వహించారు.

## జిల్లా క్రియాశీలక వైకాపా కార్యదర్శిగా కుమ్మరి రమణ



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని భీమ గాని పల్లిపంచాయతీ కమతంపల్లికి చెందిన కుమ్మరి రమణాను వైకాపా జిల్లా క్రియాశీలక కార్యదర్శిగా నియమించారు ఆయన మాట్లాడుతూ మా ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఎంపీ మిధున రెడ్డిలు నాపై నమ్మకంతో ఈ పదవిని నాకు కట్ట పెట్టినందుకు వారికి ధన్యవాదాలు తెలుపుతున్న అన్నారు.

## వాలీబాల్ టోర్నమెంట్‌లో జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు



**కుప్పం, మేజర్‌న్యూస్:** భారత ప్రభుత్వం ఎన్వైకెఎస్ యువ భారత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం రామకుప్పం మండలం గురుకుల పాఠశాలలో వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది. ఆదివారం కుప్పం పట్టణంలోని ఎన్టీయార్ స్టేడియంలో ఘనంగా షటిల్ బాట్మెంటన్ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కుప్పం లయన్స్ క్లబ్ అడ్వైసర్ మహేష్, యువ భారత్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆర్ వేకాంత్ మరియు జాతీయ సేవా కార్యకర్త పరంధమ, స్థానిక క్రీడాకారులు వెంకటసామీ, శివ రెడ్డి, శ్రీనాథ్, యువ భారత్ సిబ్బంది, క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ షటిల్ బాట్మెంటన్ పోటీలో విజేతలుగా రాజశేఖర్ సుందర్, రన్నర్స్‌గా హరీష్, దినకర్ నిలిచారు.వీరిని జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు.

## వైసీపీ జిల్లా అధికార ప్రతినిధిగా రాజశేఖర్ రెడ్డి



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని పిచ్చి గుండ్లపల్లి గ్రామానికి చెందిన వైఎస్ఆర్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధిగా రాజశేఖర్ రెడ్డిని నియమించింది ఆయన మాట్లాడుతూ పార్టీకి చేసిన సేవలు గుర్తింపుగా పుంగనూరు నియోజకవర్గ ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డి ఎంపీ మిథున్ రెడ్డిలు నాపై నమ్మకంతో ఈ పదవి కట్ట పెట్టినందుకు వారికి ధన్యవాదాలు తెలుపుతున్న అన్నారు. నాపై నమ్మకంతో ఈ పదవి నాకు కట్ట పెట్టినందుకు జిల్లా నాయకులందరి నీసమన్వయ చేస్తూ కూటమి నాయకులు చేస్తున్నతప్పులను ఎత్తిచూపుతూ వైఎస్ఆర్ సీపీ బలోపేతానికి కృషి చేస్తా అన్నారు.

# ఘనంగా స్వామీ వివేకానంద జయంతి




**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం ఎంపీడీఓ ఆఫీసు ఆవరణంలో విశ్వహిందూ పరిషత్ నేతృత్వంలో స్వామీ వివేకానంద జయంతి వేడుకలను ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్ ముఖ్య అతిథిగా పాల్గొని ఆయనకు ఘనంగా పుష్పాలతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కోలా ఆనంద్ మాట్లాడుతూ స్వామీ వివేకానంద జీవిత చరిత్రను వివరంగా చెప్పారు. ఆనాడు వివేకానందుడు భారత దేశ చరిత్రను, సంస్కృతిని, హైందవ ధర్మాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన ఆ నాటి నరేంద్రుడు అయితే ఈ యుగంలో నరేంద్ర మోదీ అని కోలా ఆనంద్ వెల్లడించారు. యువత వివేకానందుని ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ఆయన అడుగుజాడల్లో నడవాలని హితవు పలికారు. హైందవ ధర్మం కోసం, ధర్మ రక్షణ కోసం, సంస్కృతి ఆచరణ కోసం, దేశం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి, శ్రీకాళహస్తి అసెంబ్లీ పార్టీ కన్వీనర్ శ్రీ కోలా ఆనంద్ యువతను కోరారు. విశ్వహిందూ పరిషత్, భారతీయ జనతా పార్టీ నేతృత్వంలో శ్రీకాళహస్తి పట్టణం నందు అతి త్వరలో ఛత్రపతి శివాజీ విగ్రహాన్ని పెద్ద ఎత్తున ఏర్పాటు చేయడం జరుగునని కోలా ఆనంద్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్, రాష్ట్రీయ స్వయం సేవక్, భజరంగ్ దళ్, అఖిల భారత విద్యార్థి పరిషత్ సభ్యులు, జిల్లా కార్యదర్శి, అసెంబ్లీ పార్టీ కో – కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, బీజేపీ నేతలు ఎస్వీ రమణ, కునాటి నాగరాజు, సొట్ట సుకుమార్, కుప్ప ప్రసాద్, జీవి అమర్నాథ్, ఎమ్మిడిశెట్టి మోహన్, అధ్యక్షులు ఆర్. హరీష్ రెడ్డి, బాగిర్తి వెంకటేష్, పుణ్యం డిల్లీ, గునకల వెంటసుబ్బయ్య, సజ్జా హరీష్, అముదాల మునిరాజ, కటికం చెందు, డి. రవి తేజ, వి. చంద్రయ్య, సూర బిందు కుమార్, సింగమాల కుమార్, సిద్ధా శ్రీనివాస్, గిరిధర్ సాయి, నాని తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా కుటుంబ సభ్యులకు అండగా ఉంటాం : మాజీ మంత్రి రోజా



**నగరి, మేజర్‌న్యూస్:** నగరి వైఎస్ఆర్సిపి కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని మాజీ మంత్రి ఆర్.కే. రోజా తెలిపారు. రాష్ట్ర మాజీ మంత్రి ఆర్.కె.రోజా ప్రాతినిధ్యం వహిస్తున్న నగరి నియోజకవర్గం నుండి వైఎస్ ఆర్సీపీ జిల్లా కమిటీలో పలువురిని నియమించారు. ఈ సందర్భంగా నగరి లోని మాజీమంత్రి ఆర్.కె. రోజా కార్యాలయంలో నాయకులు కార్యకర్తల సమావేశంలో ఆమె మాట్లాడారు. రాష్ట్ర పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రజా క్షేత్రంలో సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. వైఎస్ఆర్సిపికి చెందిన ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ప్రజలకు అండగా నిలవాలని రోజా పిలుపునిచ్చారు. రోజాను నియోజకవర్గం లోని వైఎస్ఆర్సిపికి చెందిన ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నగరి నియోజకవర్గం లోని నగరి రూరల్ మండలం లోని వైఎస్ఆర్‌సిపి ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. వైఎస్ఆర్సీపీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రోజా చొరవతో నగరి నియోజకవర్గ పలువురు నాయకులను చిత్తూరు జిల్లా పార్టీ కమిటీలో వివిధ హోదాల్లో నియమించారు. వైఎస్ఆర్సీపీ జిల్లా పార్టీ కమిటీలో పదవులు పొందిన నాయకులు జిల్లా ఉపాధ్యక్షులుగా బిడి భాస్కర్, నగరి మున్సిపాలిటీ, ప్రధాన కార్యదర్శిగా టీ.అనిల్ కుమార్, కొప్పెడు, నింద్ర మండలం, కార్యదర్శి ఆర్గనైజేషనల్ గా సి.చిరంజీవి, చిన్నబ్బ నాయుడు కండ్రిగ, పుత్తూరు మున్సిపాలిటీ 12వ వార్డు, జి .లీలా రామన్ దామరపాకం నగరి రూరల్ మండలం, కార్యదర్శి ఆక్టివిటీ టీ.సీ.మురుగయ్య,17వ వార్డు, నగరి మున్సిపాలిటీ, కే మాధవ వర్మ, ఎస్వీఆర్ పురం, వడమాల పేట అధికార ప్రతినిధిగా చెంచు రమణ రాజు, జగన్నాధపురం, విజయపురం మండలం లు నియమించారు. జిల్లా కమిటీలో పదవులు పొందిన వారికి రోజా శుభాకాంక్షలు తెలిపారు.

## ఎయిర్‌పోర్ట్‌లో మంత్రి నారా లోకేష్‌కి ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే బొజ్జల

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ సంక్రాంతి సందర్భంగా నారావారిపల్లె స్వగృహానికి విచ్చేయడం జరిగింది. వారికి తిరుపతి ఎయిర్పోర్ట్ స్వాగతం శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి ఘన స్వాగతం పలకడం జరిగింది. బొజ్జల సుధీర్ రెడ్డిని మంత్రి నారా లోకేష్ ఆత్మీయంగా పలకరిస్తూ కుటుంబ యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు.



## కోడిపందాలు,పేకాట నిర్వహిస్తే కఠిన చర్యలు



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** సంక్రాంతి పండగను పురస్కరించుకొని గ్రామాలలో, ఇతర ప్రాంతాల్లో కోడి పందాలు, పేకాట, జల్లికట్టు వంటి అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించడం పూర్తిగా నిషేధమని ఎస్సై వెంకటసుబ్బయ్య ఆదివారం ఒక ప్రకటన లో తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ సంక్రాంతి పండగ సాంప్రదాయాలకు ఒక ప్రతీక అన్నారు. దాన్ని కుటుంబ సభ్యులతో ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని సూచించారు.మన సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా పండుగ జరుపుకోవాలన్నారు. ప్రధానంగా యువత అసాంఘిక కార్య కలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఎక్కడైనా కోడి పందేలు నిర్వహిం చినా, పందేల నిర్వహణకు స్థలాలు ఇచ్చి ప్రోత్సహించినా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు.అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నట్లు తెలిస్తే వెదురుకుప్పం ఎస్సై నంబర్ 9440900691 కు సమాచారం అందించాలన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు.

## వైకాపా మండల కన్వీనర్‌గా అల్లూరు అనిల్ రెడ్డి



**సూళ్లూరుపేట రూరల్, మేజర్ న్యూస్:** వైయస్ ఆర్ 'కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జననేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు సూళ్లూరుపేట మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య సహకారంతో సూళ్లూరుపేట మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ గా అందరివాడు, సూళ్లూరుపేట మండల అధ్యక్షులు అల్లూరు అనిల్ రెడ్డి ని నియమించడం జరిగింది. దీంతో సూళ్లూరుపేట పట్టణం, గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ఆయన అభిమానులు హర్షం వ్యక్తంచేశారు.



## ట్రెక్ చిత్తూరు కార్యక్రమం విజయవంతం

**పలమనేరు, మేజర్ న్యూస్:** పలమనేరు ఫారెస్ట్ రేంజ్ సిబ్బంది వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ట్రెక్ చిత్తూరు కార్యక్రమం ఈనెల 12వ తేదీ ఉదయం బంగారుపాళ్యం మండల పరిధిలోని గౌరీ శంకరపురం నుండి దేవరకొండ వరకు డీఎఫ్ఓ ఎస్.భరణి, డీఎఫ్ఓ జి. నరేంధిరన్, పలమనేరు ఎఫ్ ఆర్‌వోఆర్. నారాయణ, వారితో కలిసి నడిచి వెళ్లడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమమునకు బెంగళూరు, తిరుపతి, చిత్తూరు, పలమనేరు నుండి యువతి యువకులు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ వేణుగోపాల్ రెడ్డి, ఎఫ్ ఎస్ ఓ లు సుకుమార్, సురేంద్ర, రమేష్, శ్రీలక్ష్మి, హైమావతి, అనిత, తిరుపతయ్య, రాజశేఖర్,అరుణ్ భాష, ట్రెక్ సిబ్బంది,ఎలిఫెంట్ ట్రాకర్ తదితరులు పాల్గొన్నారు.

## యువతరం సేవా సమితి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణంలో శ్రీకాళహస్తి పురపాలక సంఘం పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మెప్మా ఆద్వర్యంలో నిర్వహిస్తున్న పట్టణ నిరాశ్రయుల వసతి గృహంలో రక్త దాన శిబిరం నిర్వించడం జరిగింది. గత 11 సంవత్స రాలు నుండి అత్యంత సేవా భావంతో సేవలు అందిస్తున్న సేవా సంస్థ యువతరం సేవా సమితి, పట్టణంలో నిరాశ్రయులకు ఆశ్రయముతో పాటు భోజన వసతి కల్పిస్తున్నారు. వీరు చేస్తున్నటువంటి సేవలలో స్వామి వివేకానంద జన్మ దినోత్సవం యూత్ డే పురస్కరించుకొని యూత్ డే సందర్భంగా ప్రతి సం.ము రక్త దాన శిబిరములు ఏర్పాటు చేసి అత్యవసర సమయాలలో ఆదుకోవడమే కాక రక్త దానము మరొకరికి ప్రాణ దానము అనే సూక్తి పట్ల అవగాహన కల్పిస్తున్నారు. రక్త దానం శిబిరములో 50 మంది యువకులు పైగా దాతలు ముందుకొచ్చారు. రక్త దానం చేయడంతో పాటు యువతరం సేవా సమితి వారు చేస్తున్న ఈ రక్త దానము వల్ల ఎంతో అవగాహన కల్పిస్తున్నందులకు అభినందించి, దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. పట్టణ ప్రముఖులు. యువతరం సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు, ఈ రక్త దాన శిబిరంలో ఏన్.టి.ఆర్ ట్రస్ట్ ద్వారా వైద్యులు పాల్గొనడం జరిగింది.

## పూర్వ విద్యార్థుల కలయిక



పెనుమూరు, మేజర్‌న్యూస్: పెనుమూరులోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆవరణలో 2005-2007వ సంవత్సరంలో ఇంటర్మీడియట్ చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం కళాశాలలో కలుసుకున్నారు. దాదాపు 20ఏళ్ల తర్వాత అందరూ కలుసుకోవడంతో ఒకరి క్షేమాలు మరొకరు తెలుసుకున్నారు. అనంతరం వారికి విద్యాబోధన చేసిన గురువులు నరసింహులు, దామోదర్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డిలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆనంద్, రంగస్వామి, ఏకాంబరం ఉదయ్, వెంకటేష్, రోహిత్, స్వాతి, జ్యోతి, శాంతి, హేమలత, యువరాజ్, మునస్వామి,మహేష్, అమర్, భాను, లతతో పాటు ఇతర విద్యార్థులు పాల్గొన్నారు.

## రేపు..జూపార్క్‌లో సందర్శకులకు అనుమతి

**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** రేపటి రోజు మంగళవారం స్థానిక శ్రీ వెంకటేశ్వర జంతు ప్రదర్శనశాల నందు సందర్శకులను అనుమతిస్తామని జూపార్క్ క్యూరేటర్ సి. సెల్వం ఆదివారం ఓ ప్రకటనలో తెలియజేశారు.వాస్తవానికి ప్రతి మంగళవారం జూ పార్కు సెలవు దినమని, అయితే సంక్రాంతి పండుగను పురస్కరించుకుని 14వ తేదీ మంగళవారం సందర్శకులు తమ తమ కుటుంబ సభ్యులు అలాగే పిల్లలతో ఆహ్లాదంగా గడపడానికి జూ పార్కుకు వస్తారు.కావున వారికి ఈ వెసులుబాటు కల్పించామన్నారు. అయితే 16వ తేదీ గురువారం జూ పార్కుకు సెలవు ప్రకటిస్తున్నట్లు క్యూరేటర్ సెల్వం వెల్లడించారు.ఈ విషయాన్ని సందర్శకులు గమనించాలని కోరారు.

## నూతన వధువరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే పెద్దిరెడ్డి, ఎంపీ మిధున్ రెడ్డి



రొంపిచెర్ల, మేజర్ న్యూస్: నాగిరెడ్డి కళ్యాణమండపంలో నూతన వధువరులను పుంగనూరు నియోజకవర్గ ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిధున్ రెడ్డి ఆశీర్వదించారు. ఆదివారం రొంపిచెర్ల వైయస్సార్సీపి మైనారిటీ నాయకులు ఎం అహ్మద్ అలీ బేక్ కుమార్తె వివాహ వేడుకలకు ఎమ్మెల్యే, ఎంపీ ఇద్దరు హాజరయ్యారు.నూతన వధువరులు మొగల్ నగ్మా సుల్తానా బేగం, షేక్. మమ్మద్ ఉమర్ హసన్‌లను ఆశీర్వదించి పిల్ల పాపలతో సంతోషంగా ఉండాలని దీవించారు. అనంతరం వైఎస్ఆర్సిపి కార్యకర్తలను పేరు పేరునా పలకరించి ఎలా ఉన్నారు అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు చెంచురెడ్డి, ఎల్ మహబూబ్ బాషా, ఎం నిజాంఆలీ బేక్, ఇంతియాజ్ ఖాన్, అల్లాబక్షు, బుడ్డన్ సాహెబ్, జాకీర్ హుస్సేన్, హిమాయతుల్లా బేక్, కరంతుల్లా బేక్, పీలేరు సర్పంచ్ అబీబ్ భాషా తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థులు అపూర్వ కలయిక



**పలమనేరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని గుడియాత్తం రోడ్డు నందు రూరల్ మండలంలోని కోలమాసన పల్లె హై స్కూల్ నందు చదువుకున్న 1989 బ్యాచ్ విద్యార్థులు ఆదివారం హొటల్ నందు అందరూ కలవడం జరిగింది. ఏప్రిల్ నందు తమకు పాఠాలు నేర్పిన గురువులు అందరిని కలసి పూర్వ విద్యార్థుల కలయిక ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అందుకు అందరూ చర్చించుకుని ఒక నిర్ణయానికి రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుబ్రహ్మణ్యం రెడ్డి, బాలసుబ్రమణ్యం, చెన్నకేశవులు,దేవేంద్ర, శ్రీనివాసులు, రామకృష్ణ, సునీల్,నాగభూషణం రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, ఇక్బాల్, రాధాకృష్ణ, మునిరత్నం, శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వామి వివేకానంద జయంతి



**పలమనేరు, మేజర్‌న్యూస్:** స్వామి వివేకానంద 162 వ జయంతిని పురస్కరించుకుని చెన్నై బెంగళూరు జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న శ్రీకృష్ణదేవరాయల విగ్రహం వద్ద ఆదివారం స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నేటితరం యువత ఆయనను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అనంతరం ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో పుష్పాల వెంకటేశ్వర్లు, కోటి, తాతయ్య, శివకుమార్, సుదర్శన్ బాలాజీ, లక్ష్మీపతి, ఆంజనేయులు, రమణ పాల్గొన్నారు.

# యువతకు స్ఫూర్తి ప్రదాత స్వామి వివేకానంద

**– నెహ్రూ యువ కేంద్ర సమన్వయకర్త ప్రదీప్ కుమార్**



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** యావత్ ప్రపంచ యువతకు స్వామి వివేకానంద స్ఫూర్తి ప్రదాతగా నిలిచారని చిత్తూరు జిల్లా నెహ్రూ యువ కేంద్రం సమన్వయకర్త ప్రదీప్ కుమార్ అన్నారు. ఆదివారం స్వామి వివేకానంద 163 వ జయంతి, జాతీయ యువజన దినోత్సవం జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నేటి యువతకు ఎనలేని స్ఫూర్తినిచ్చి సన్మార్గం వైపు నడిపించడానికి స్వామి వివేకానందుని సూక్తులు సందేశాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. నేటి యువత ఉజ్వల భవిష్యత్తుకు, హైందవ ధర్మ వ్యాప్తికి, భారతీయ సనాతన ధర్మ విశిష్టతకు భారతీయ సంస్కృతి సాంప్రదాయాల ఔన్నత్యాన్ని దశ దిశల వ్యాప్తి చేయడానికి ఎనలేని సేవ చేసిన మహనీయుడు స్వామి వివేకానందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు జగదీశ్వర్ నాయుడు మాట్లాడుతూ వివేకానందుని మాటలు ఉపన్యాసాలు దివ్య సందేశాలు యావత్ ప్రపంచానికి, మానవాళికి మార్గదర్శకమని తెలియజేశారు. నెహ్రూ యువ కేంద్ర జాతీయ సేవా కార్యకర్తల ఎంపిక కమిటీ సభ్యులు చిట్టిబాబు నాయుడు మాట్లాడుతూ వివేకానందుడు ఇచ్చిన స్ఫూర్తితో నేటి యువత ఉజ్వల భవిష్యత్తును అందిపుచ్చుకోవాలని సంఘ సేవను దేశభక్తిని పెంచుకోవాలని ఆకాంక్షించారు. జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి అట్లూరు శ్రీనివాసులు మాట్లాడుతూ జాతీయ యువజన దినోత్సవం స్వామి వివేకానంద జయంతుత్సవం జిల్లాలో ఘనంగా నిర్వహించడం అభినందన నియమని నేటి యువత జాతి నిర్మాణానికి, దేశ సంరక్షణకు భరతమాత కీర్తిని పెంచడానికి నడుం బిగించాలని ఆకాంక్షించారు . ఈ సందర్భంగా స్వామి వివేకానంద నిలువెత్తు విగ్రహానికి పుష్పమాలలు వేసి, పుష్పాభిషేకం చేసి ఘనంగా నీరాజనాలు అర్పించారు. అనంతరం ప్రధానమంత్రి జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా ఇచ్చిన సందేశాన్ని వీక్షించారు. ఈ కార్యక్రమంలో సెట్విన్ అధికారులు నాయక్, హరినాథ్, జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ కార్యదర్శి శరత్, మునస్వామి నెహ్రూ యువ కేంద్రం గణాంకాధికారి బాబురెడ్డి ,ప్రముఖ కవి పసపల హరికృష్ణా రెడ్డి ,నెహ్రూ యువకేంద్ర జాతీయ సేవా పథక స్వచ్ఛంద సేవకులు, యువజన సంఘాల ప్రతినిధులు, గ్రామీణ యువతి యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జూదాలు నిర్వహిస్తే కఠిన చర్యలు

**పెద్దపంజాణి, మేజర్ న్యూస్:** పలమనేరు నియోజకవర్గం,గంగవరం మండలంలో సంక్రాంతి పండగను పురస్కరించుకొని, గ్రామాలలో, గ్రామ శివారు ప్రాంతాల్లో కోడి పందాలు, పేకాట వంటి జూదాలు నిర్వహించడం పూర్తిగా నిషేధమని, ఎవరైనా ఈ నిషేదాన్ని ఉల్లంఘించినా, ప్రోత్సహించినా లేదా సాంప్రదాయ క్రీడల పేరుతో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా అలాంటి వారిపై కఠిన చర్యలు తప్పవని గంగవరం యుపిఎస్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ప్రసాద్ స్పష్టం చేశారు.సంక్రాంతి పండగ సాంప్రదాయాలకు ప్రతీక అని, కుటుంబ సభ్యులతో ఆనందోత్సాహాలతో, సాంప్రదాయ క్రీడలకు ప్రాధాన్యత ఇస్తూ జరుపుకోవాలన్నారు. కోడి పందేలు, పేకాట లాంటి జూద కార్యక్రమాలు మన సంస్కృతి, సమాజాన్ని దెబ్బతీస్తాయని ఎన్నో కుటుంబాలను, జీవితాలను నాశనం చేస్తాయన్నారు.యువత అసాంఘిక చర్యలకు దూరంగా ఉండాలని పేర్కొన్నారు.జూదాలు యువతను ఒడిదుడుకులకు గురిచేస్తాయని, జూదాలకు బానిసలై కోర్టు కేసుల్లో ఇరుక్కొని భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని చెప్పారు. ఉద్యోగాల కోసం, పాస్ పోర్టు కోసం దరఖాస్తు చేసే సమయంలో కేసులు అడ్డంకిగా మారతాయని,యువత జీవితాలు అధోగతికి వెళ్లే ప్రమాదం ఉందిని యువత మేలుకోవాలన్నారు. అసాంఘిక చర్యలను పూర్తిగా నివారించేందుకు పోలీసులు జిల్లా వ్యాప్తంగా గట్టి చర్యలు చేపడుతున్నారని, ఎక్కడైనా కోడి పందేలు, జూదం, ఇతర అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే 100 లేదా 112కు సమాచారం ఇవ్వవచ్చని, లేదా పోలీసు వాట్సాప్ నంబర్ 9440796735కు సమాచారాన్ని పంపించవచ్చన్నారు.సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని, ప్రజల సహకారం మాత్రమే శాంతియుతమైన సమాజ నిర్మాణానికి పునాదని గంగవరం యుపిఎస్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ తెలిపారు.

# తడ మండల వైఎస్సార్ సీపీ రథసారథిగా కెలివి ఆర్ముగం

**– 2001లో సర్పంచిగా ఎన్నికై రాజకీయ ప్రస్థాపన ప్రారంభం**
**– మాజీ మంత్రి, జిల్లా అధ్యక్షుడు కాకాని, మాజీ ఎమ్మెల్యే కిలివేటి అధ్యక్షతన రెండవసారి పార్టీ అధ్యక్ష బాధ్యతలు అప్పగింత**



**తడ, మేజర్ న్యూస్:** తడ మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుగా కెలివి ఆర్ముగంను రెండవసారి పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య సారధ్యంలో జిల్లా అధ్యక్షుడు కాకాని గోవర్ధన్ రెడ్డి అధ్యక్షతన రెండవసారి పార్టీ అధ్యక్షుడుగా బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. తడ మండలం లో సౌమ్యుడు, అవినీతి ఎరగని నాయకుడు ప్రజలలో మంచి నమ్మకం ,పట్టున్న నాయకుడు సంజీవన్న నమ్మిన బంటుగా కెలివి ఆర్ముగం 2001 నుండి రాజకీయాల్లోకి ప్రవేశించి మొట్టమొదటిసారిగా సర్పంచ్ గా ఎన్నికై తర్వాత 2006లో జడ్పిటిసిగా ఎన్నికయ్యారు. అప్పటినుండి తిరుగులేని నాయకుడిగా ప్రజల మండల పొందుతూ ప్రజా సేవకుడు అయ్యారు అనంతరం ఉమ్మడి నెల్లూరు జిల్లా లో జిల్లా మత్స్యకార శాఖ అధ్యక్షులుగా కూడా పనిచేశారు. దీంతో ఆయనకు మంచి గుర్తింపు పొందారు అనంతరం వైఎస్ఆర్సిపి పార్టీ ప్రారంభం నుండి సంజీవ్‌కు తోడుగా ఉంటూ పార్టీని మంచి మెజారిటీతో అధికారంలోకి తీసుకువచ్చారు. అనంతరం రెండోసారి మళ్లీ ఎమ్మెల్యేగా సంజీవన్న గెలవడంతో ఆయనకు మండల అధ్యక్ష పదవిని అప్పగించారు. అప్పటినుండి మండలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. పంచాయతీ ఎన్నికల్లో తడ నుండి వైకాపా తరఫున సర్పంచిగా పోటీ చేయగా అత్యధిక మెజారిటీతో గెలుపొంది సర్పంచి పదవిని చేజిక్కించుకున్నారు. మండలంలో అవినీతికి చోటు లేకుండా ప్రజలకు అందుబాటులో ఉంటూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రభుత్వ పథకాలలో ప్రజలకు చేరవేస్తూ మండల నాయకులందరినీ ఒక తాటిపై నిలబెట్టి ముందుకు దూసుకుపోతూ వచ్చారు. పట్టణంలో సర్పంచ్ అయిన ప్పటి నుండి ఆయన సొంత నిధులతో అనేక కార్యక్రమాలు చేపట్టి ప్రజల మన్ననలను పొందారు. ఇలాంటి మంచి కార్యక్రమాలు చేస్తున్న సర్పంచ్ నీ మాజీ ఎమ్మెల్యే, జిల్లా ఇన్చార్జి ఇరువురు అధిష్టానం దృష్టికి తీసుకుపోవడంతో అధిష్టానం ఆయనకు మరోసారి మండల అధ్యక్ష పదవి ని కట్టబెట్టారు. దీంతో కెలివి ఆర్ముగం రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నుకోవడంతో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# కోడి పందాలు, జూదాల పై పోలీసుల ప్రత్యేక నిఘా : సిఐ హనుమంతప్ప

**కార్వేటి నగరం మేజర్‌న్యూస్:** సంక్రాంతి సందర్భంగా పోలీసులు బందోబస్తులో ఉంటారులే అని అనుకుంటే కర్మ కాలినట్టే వేట మొదలుపెట్టిన పోలీసులు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సంక్రాంతి సందర్భంగా కోడిపందాలు, పేకాట, ఇతర జూదాలు ఆడే వారిపై ప్రత్యేకంగానిఘా పెట్టడం జరిగిందని తెలిపిన కార్వేటి నగర్ సిఐ హనుమంతప్ప, ఎస్సై రాజ కుమార్ అదేవిధంగా కుటుంబ సమేతంగా భక్తిశ్రద్ధలతో సంతోషంతో చేసుకునే సంక్రాంతి పెద్ద పండుగ ప్రతి ఒక్కరూ ఆనందంగా జరుపుకోవాలని, పోలీసు శాఖ ఉద్దేశమని, అలాకాకుండా జూదగాళ్లు, వ్యసనపరులు సంతోషకరమైన సంక్రాంతి పండుగ సందర్భంగా కోడిపందాలు జూదాలు ఆడి కుటుంబాలలో బాధనింపవద్దని అలా చేస్తే చట్టపరమైన కఠిన చర్యలు కచ్చితంగా తీసుకుంటామని, అదేవిధంగా ముఖ్యంగా విద్యార్థులకు పిల్లలకు యువతకు ప్రత్యేక విజ్ఞప్తి చేస్తూ సంక్రాంతి సెలవుల్లో సరదాల కోసం ఆహ్లాదం కోసం చెరువులు నిండిన వాగులు వంకల్లో ముఖ్యంగా బావుల్లోకి ఈతకు వెళ్లి ప్రమాదాలకు గురి కాకూడదని పలు జాగ్రత్తలు పాటించాలని అదేవిధంగా తల్లిదండ్రులు కూడా తమ పిల్లలపై నిగా పెట్టాలని తెలిపారు. ఏది ఏమైనా సంక్రాంతి వస్తే కోడి పందాల గాళ్లు ఏ స్థాయిలో రెచ్చిపోతున్నారో నియోజకవర్గంలో రికార్డులు పరిశీలిస్తే అధికారికంగా తెలుస్తుంది.

# రాష్ట్రాన్ని గ్రీన్, క్లీన్ ఎనర్జీ హబ్‌గా తీర్చిదిద్దుతాం



(మొదటిపేజీ తరువాయి)

ఏజీ అండ్ పి మరింతగా తమ వాణిజ్య కార్యకపాపాలను విసరిస్తున్నందుకు ముందుగా శుభాకాంక్షలు తెలిపారు. తను తిరుచానూరులో ఏజీ అండ్ పి ప్రథం - థింక్ గ్యాస్ వారి ద్వారా డైరెక్ట్ పైపులైన్ ద్వారా గ్యాస్ అందించే కార్యక్రమ శ్రీకారం చుట్టి వారితో మాట్లాడానని అన్నారు. తిరుచానూరులో ఎ జి అండ్ పి గ్యాస్ కనెక్షన్ ను ప్రారంభి వారితో మాట్లాడాను. ఆదివారం తిరుపతి నుండి మంచి నూతన సిఎన్‌జి, పిఎన్‌జి ప్రాజెక్టులను ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందని ప్రపంచ వ్యాప్తంగా ఫ్యూయల్ ఎనర్జీ లో మార్పులు వస్తున్నాయి. ఒకప్పుడు పొయ్యిలో వంటను చేసుకునే వాళ్ళం. మన రాష్ట్రంలో 1995-96 ఎల్‌పిజి కనెక్షన్లు మంజూరు చేసాం. ఇప్పుడు ప్రతి బిపిఎల్ కార్డు కుటుంబానికి దీపం -2 క్రింద 3 ఉచిత సిలిండర్లు ఇస్తున్నామని స్వచ్ఛమైన , సురక్షితమైన సహజ వాయువుతో కూడిన సి ఎన్ జి పైప్ లైన్ తో ఇంటికి కనెక్ట్ చేయడం కార్యక్రమం శ్రీకారం చుట్టాం మాన్నారు. రాష్ట్రం క్లీన్ ఎనర్జీ, గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి, వాడకంలో ముందుకెళ్లాలి ఆంధ్ర ప్రదేశ్ గ్రీన్ ఎనర్జీ హబ్ గా మారనుందని అందులో భాగంగా నేడు సిఎన్‌జి, పిఎన్‌జి సహజ వాయువుల కనెక్షన్లు ప్రారంభించాం ఆయన తెలిపారు. ఎజి అండ్ పి కంపెనీ ప్రస్తుతం రాజస్తాన్, కర్ణాటక, కేరళ ,తమిళనాడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో తమ సేవలు అందిస్తున్నారు. 80లక్షల మందికి క్లీన్‌గ్యాస్ ఇస్తున్నారు. 28 జిల్లాలో 1500 స్టేషన్లతో అందించ గలుగుతున్నారు. ఎ జి అండ్ పి సంస్థ గ్రీన్ హౌస్ ని పెంచడానికి, 2030 సంవత్సరానికి 15 శతం మార్కెట్ షేర్‌లో ముందుకు వెళ్నారని అందుకు వారికి శుభాకాంక్షలు తెలిపారు. మన రాష్ట్రంలోని గోదావరి బేసిన్ ద్వారా 40శాతం సహజ వాయువు ఉత్పత్తి జరుతోంది. దీనిని మన రాష్ట్రం లోఉపయోగించుకునేదానికి పూర్తీ సహకారం అందిస్తామని 2014-19లో భాగ్యనగర్ గ్యాస్, గోదావరి గ్యాస్, మెగా గ్యాస్, ఇండియన్ ఆయిల్ కార్పోరేషన్ ఎ జి అండ్ పి కంపెనీలకు 99 లక్షల కుటుంబాల కనెక్షన్లను మంజూరు చేయడం కోసం 11,120కోట్ల పెట్టుబడితో అనుమతులు 8శాతం న్యాచురల్ గ్యాస్ ట్యాక్సేషణ్ తో ఇచ్చామని తరువాత గత 5 సంవత్సరాల్లో వీటిని నిర్లక్ష్యం చేసి గత ప్రభుత్వం టాక్స్ 24 శాతం చేయడంతో ఈ సంస్థలు తమ కార్యక్రమాలు ఆపి ఇతర రాష్ట్రాలకు వెళ్ళారని తిరిగి మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 5శాతంకు తగ్గించడం జరగిందని అన్నారు. కొన్ని నెలల ముందు శ్రీ సిటీ లో గ్యాస్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ యూనిట్ ప్రారంభించామని గత 5 నెలలో ఈ కంపీనీ 51 కంపెనీలతో సంబంధాలు ఏర్పరుచుకున్నదని ఎంతో వేగంగా అభివృద్ధి చెందుతున్నదని అభినందించారు. ఈ కార్యక్రమంలో పెట్టుబడుల మరియు ఇన్ఫ్రా ష్ట్రక్చర్ శాఖా మంత్రి బి సి జనార్ధన్ రెడ్డి, జిల్లా ఇంచార్జిమంత్రి అనగాని సత్యప్రసాద్, చిత్తూరు ఎంపి దగ్గుమల్ల ప్రసాద్ రావు, తిరుపతి శాసనసభ సభ్యులు ఆరణి శ్రీనివాసులు, చంద్రగిరి శాసనసభ సభ్యులు పులివర్తి నాని, ప్రిన్సిపాల్ సెక్రటరీ సురేష్ కుమార్ ఐ అండ్ ఐ ఎండి దినేష్ కుమార్, తిరుపతి జిల్లా కలెక్టర్, డా.ఎస్.వెంకటేశ్వర్, ఎజి అండ్ పి, ప్రథమ్ థింక్ గ్యాస్ కంపెనీ సీనియర్ లీడర్‌షిప్ టీం, జపనీస్ పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు. అనంతరం జపనీస్ పారిశ్రామికవేత్తలను ముఖ్యమంత్రి సన్మానించారు.




## సీఎంకు ప్రభుత్వ విప్ స్వాగతం



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదివారం తిరుపతి పర్యటనకు విచ్చేసిన సందర్భంగా రేణిగుంట విమానాశ్రయంలో ప్రభుత్వ విప్ గంగాధర నెల్లూరు శాసనసభ్యులు డాక్టర్ వి.ఎం.థామస్ పుష్పగుచ్చం అందించిస్వాగతం పలికారు.

## ముఖ్యమంత్రికి కోలా ఆనంద్ స్వాగతం



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర సెక్రెటరీ, నియోజకవర్గ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయంలో కలంకారీ పట్టు వస్త్రంతో సత్కరించి ఘనంగా స్వాగతం పలికారు. అదేవిధంగా ముఖ్యమంత్రి కోలా ఆనంద్‌ను ఆప్యాయతగా పలకరించారు. అనంతరం ముఖ్యమంత్రిని శ్రీకాళహస్తీ శ్వర స్వామి దేవస్థానం శేషవస్త్రం కప్పి, తీర్ధ ప్రసాదాలు ఇవ్వడం జరిగింది. శ్రీకాళహస్తి నియోజకవర్గ బీజేపీ నేతలు, కార్యకర్తలు పుష్ప గుచ్చాలుతో ముఖ్యమంత్రిని సత్కరించారు.

## సీఎం చంద్రబాబుకు బొజ్జల సుధీర్ రెడ్డి స్వాగతం



**రేణిగుంట, మేజర్‌న్యూస్:** రేణిగుంట అంతర్జాతీయ విమానాశ్రయం చేరుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదివారం ప్రత్యేక విమానంలో రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న ఆయనకు రెవెన్యూశాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్, టీటీడీ చైర్మన్ బి.ఆర్.నాయుడు, డీఐజీ షిమోషి బాజ్పాయ్, చిత్తూరు పార్లమెంట్ సభ్యులు దగ్గుమళ్ల ప్రసాద్ రావు, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్, తిరుపతి జిల్లా ఇంచార్జి జిల్లా ఎస్పీ మణికంఠ ఛందోలు, శ్రీకాళహస్తి నియోజకవర్గం ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి పలువురు పుష్పగుచ్చాలు అందిందిచి స్వాగతం పలికారు. అనంతరం సిఎం చంద్రబాబు విమానాశ్రయం నుండి తిరుపతికి రోడ్డు మార్గాన బయలుదేరారు.

## సీఎం చంద్రన్నకు ఎమ్మెల్యే భాను ఘనస్వాగతం

**నగరి, మేజర్‌న్యూస్:** సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుటుంబ సమేతంగా నారావారి పల్లె కు విచ్చేయడంలో భాగంగా ఆదివారం సాయంత్రం రేణిగుంట



విమానాశ్రయానికి చేరుకున్నారు. అప్పటికే రేణిగుంట విమానాశ్రయం వద్ద వేచి ఉన్న నగరి నియోజకవర్గ ఎమ్మెల్యే గాలి ప్రకాష్ నారా చంద్రబాబు నాయుడు కు శాలువా కప్పి ఘనంగా స్వాగతం పలికారు.

## డిప్యూటీ సీఎంను కలిసిన ఎన్‌విఆర్ ట్రస్ట్‌అధినేత

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రడిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ని విజయవాడలోని జనసేనా పార్టీ కేంద్ర కార్యాలయంలో మర్యాద పూర్వకంగా ఎన్.వి.ఆర్ ట్రస్ట్ అధినేత జనసేన నేత వేణు గోపాల్‌రెడ్డి ఆదివారం కలిసి పుంగనూరు నియోజకవర్గంలో జరుగుతున్న ప్రస్తుత పరిస్థితులను గురించి వివరించడం జరిగింది. పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి వస్తున్న పథకాలను ప్రజలకు అందేలా చూడాలని తెలియజేశారు. పుంగనూరు నియోజకవర్గంలో పార్టీని మరింత బలంగా ముందుకు తీసుకెళ్లాలన్నారు. వేణుగోపాల్ రెడ్డి వెంట నియోజకవర్గ జనసేనా నాయకులు శివకుమార్ రెడ్డి, పుంగనూరు మండలాధ్యక్షుడు విరూపాక్ష, జిల్లా సమన్వయకర్త చిన్నా రాయల్, నరేంద్ర రెడ్డి, నారాయణ రెడ్డి, నరేష్ రాయల్, చైతన్య రాయల్, నాగభూషణం, రెడ్డెప్ప రెడ్డి పాల్గొన్నారు.



## ఎస్పీ సుబ్బరాయుడుని తిరుపతి ఎస్పీగానే కొనసాగించాలి

### సీఎం నారా చంద్రబాబు నాయుడుకు తిరుపతి ప్రజల విజ్ఞప్తి

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు ను బదిలీ చేస్తూ సీఎం నారా చంద్రబాబునాయుడు తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకొని తిరిగి తిరుపతి జిల్లా ఎస్పీగా విధులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని తిరుపతి ప్రజలు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు స్థానిక అన్నమయ్య సర్కిల్లో ఎస్పీ బదిలీని ఆపాలని తిరుపతి ప్రజలు గంటపాటు వారి ఆవేదనను వ్యక్తం చేశారు. తిరుపతి ప్రజలు మాట్లాడుతూ తిరుపతి జిల్లా ఎస్పీగా సుబ్బరాయుడు బాధ్యతలు చేపట్టిన నాటి నుండి తిరుపతి జిల్లా ప్రజల రక్షణకు, ప్రధానంగా మహిళల భద్రతకు రక్షణ కల్పించిన ఏకైక ఎస్పీ అని కొనియాడారు. అంతేకాకుండా భూ కబ్జాదారుల పాలిట సింహంలా మారారని, గంజాయి స్మగ్లింగ్ నేరాలు తగ్గుముఖం పట్టాయని తెలియజేశారు. అంతేకాకుండా విభాగంలో క్రింది స్థాయి సిబ్బంది నుంచిపై స్థాయి ఏఎస్పీ వరకు ఆయనను తిరుపతి జిల్లాకు ఇలాంటి ఎస్పీ రావడం ఎంతో సంతోషమని అభినందించారు. ఇలాంటి మంచి వ్యక్తి టీటీడీ యాజమాన్యం చేసిన పొరపాటు వల్ల ఎస్పీని బదిలీ చేయడం దారుణమన్నారు. వెంటనే ఎస్పీని తిరిగి తిరుపతి జిల్లా ఎస్పీగా కొనసాగే విధంగా సీఎం డిప్యూటీ సీఎంలు వెంటనే స్పందించి యధావిధిగా కొనసాగించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతి ప్రజలు, అన్నమయ్య సర్కిల్ సమీపంలోని స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




జనం కోసమే
శ్రీ దినపత్రిక సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

## తిరుపతి జిల్లా ప్రజలకు

# సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు

**– తిరుపతి జిల్లా ఇన్చార్జి ఎస్పీ వి.ఎన్. మణికంఠ చందోలు**



**తిరుపతి బ్యూరో,మేజర్ న్యూస్:** జిల్లా ప్రజలందరికీ ఈ భోగి, సంక్రాంతి, కనుమ పండుగలు ఆనందభరితంగా, ఉత్సాహభరితంగా జరగాలని కోరుకుంటున్నాను. పండుగ వేళల్లో మనం సంతోషంతో, సమృద్ధితో గడపాలని, ప్రతి ఇంటా సంతోషకరమైన వాతావరణం నెలకొనాలని కోరుతున్నాను. జిల్లా ప్రజలందరికీ, పోలీస్ సిబ్బంది వారి కుటుంబ సభ్యులకు, మీడియా మిత్రులకు,హృదయపూర్వక భోగి,సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు తెలిపారు

## సినిమా థియేటర్ ఎదుట సంబరాలు



**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** డాకు మహారాజ్ చిత్రం విడుదల సందర్భంగా నాయుడుపేటలోని వేంకటేశ్వర థియేటర్ ఎదుట నందమూరి అభిమా నులు సంబరాలు ఘనంగా నిర్వహించారు. నందమూరి బాలకృష్ణ అభిమాన సంఘం అధ్యక్షుడు, టీడీపీ పట్టణ అధ్యక్షుడు కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, టపాసులు కాల్చారు. సినిమా సూపర్ హిటిని ఆనందం వక్తం చేశారు. కార్యక్రమంలో ఓజి లి మండల మాచవరం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పాదర్తి ప్రకాష్ నాయుడు,బంగారుబాబు, ప్రసాద్, కిషోర్, జయప్రకాష్, సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## మోహన్‌బాబు మృతదేహానికి నివాళులర్పించిన జనసేన నాయకుడు



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటి నగరం గ్రామ పంచాయతీ కోట చెరువు గ్రామం, మోహన్ బాబు అనారోగ్యంతో మృతి చెందడంతో మృతదేహానికి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం మాల కార్పొరేషన్ డైరెక్టర్ జనసేన పార్టీ ఇన్చార్జి యుగంధర్ పొన్న నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో కూటమి అభ్యర్థికి గెలుపుకు ఎనలేని కృషి చేశారని ఇతర సేవలు మరువలేని వన్నారు. ఇతను మృతి పట్ల పార్టీకి తీరని లోటు అన్నారు. వీరి వెంట జనసేన పార్టీ జిల్లా సంయుక్త కార్యదర్శి రాఘవ, టౌన్ ప్రెసిడెంట్ రాజేష్, మండల ఇన్చార్జి విజయ్, నియోజకవర్గం మీడియా ఇన్చార్జి చంద్రమౌళి ఉపాధ్యక్షులు ఉదయ్ టౌన్ వైస్ ప్రసిడెంట్ సూర్య నర్సింహులు, గంగాధర నెల్లూరు మండల ఉపాధ్యక్షులు శివ తదితరులు ఉన్నారు.

## తెలుగు కీర్తి జాతీయ ప్రతిభా పురస్కారానికి ఎంపికైన కరణం గిరిబాబు

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండలంలోని గంగమాంబాపురం ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న కరణం గిరిబాబు లితెలుగు కీర్తిలి జాతీయ ప్రతిభా పురస్కారానికి ఎంపికయ్యారని శ్రీ శ్రీ కళావేదిక అంతర్జాతీయ అధ్యక్షులు శ్రీ కత్తిమండ ప్రతాప్ ఒక ప్రకటనలో తెలిపారు. కరణం గిరిబాబు తెలుగు భాష, తెలుగు సంస్కృతి, తెలుగు వైభవం, తెలుగు సాహిత్యం, తెలుగు కళల పరిరక్షణ కోసం నిరంతరాయంగా చేస్తున్న విశేష కృషికిగాను శ్రీ శ్రీ కళావేదిక మరియు తెలుగు అసోసియేషన్ ఆఫ్ నేషనల్ అకాడమీ బుక్ ఆఫ్ రికార్డ్స్, వరల్డ్ రైటర్స్ ఫోరం, వరల్డ్ పోయెట్రీ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో జనవరి 21వ తేదీన విజయవాడలోని శ్రీ కౌత పూర్ణానంద్ విలాస్ కళావేదికలో జరిగే కార్యక్రమంలో జాతీయ పురస్కారం అందుకోనున్నారు. ఈ సందర్భంగా కరణం గిరిబాబు మాట్లాడుతూ తనను ఎంపిక చేసిన శ్రీ శ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరీ భూషణంకి, జాతీయ కన్వీనర్ కొల్లి రమావతి గారికి మరియు తెలుగు అసోసియేషన్ ఆఫ్ నేషనల్ అకాడమీ బుక్ ఆఫ్ రికార్డ్స్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. తెలుగు కీర్తి జాతీయ ప్రతిభా పురస్కారానికి ఎంపికైన కరణం గిరిబాబు కార్వేటినగరం మండల విద్యాశాఖ అధికారులు మరియు ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## పేటలో ఘనంగా స్వామి వివేకానంద జయంతి



**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** పట్టణ ప్రాం తంలో భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్య క్షులు అత్తిరాల కిరణ్ ఆధ్వర్యంలో స్ఫూర్తి ప్ర దాత, మార్గదర్శి భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచ దిశదశలా చాటిన చైతన్య మూర్తి శ్రీ స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివా ళులర్పించారు. ఈ కార్యక్రమంలో సూళ్లూరు పేట నియోజకవర్గం కన్వీనర్ తాటిపర్తి ఆదినారాయణ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు చెన్నకేశవరావు, కోటయ్య గౌడ్, కందయ్య, మహిళా మోర్చా రాష్ట్ర కార్యదర్శి బెజవాడ విజయమ్మ, ఇంగిలాల సాగర్, శివ, వినోద్, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగం ఇప్పిస్తానంటూ లక్షల్లో వసూలు : మా డబ్బులు మాకు ఇప్పించండి... బాధితుల వేడుకోలు



**చౌడేపల్లి మేజర్‌న్యూస్:** చౌడేపల్లి మండలం,పుదిపట్ల గ్రామపంచాయతీ,మిట్టూరు కు చెందిన కిరణ్ కుమార్ అనే వ్యక్తి పుంగనూరు మండలం, బీమగానిపల్లికి చెందిన కొందరు నిరుద్యోగుల వద్ద ఉద్యోగాలు ఇప్పిస్తామని ముప్పైవేలు వసూలు చేశాడని బాదితులు తెలిపారు. బాదితుల కథనం ప్రకారం ఉద్యోగాలు ఇప్పించడానికి మొదటగా అడ్వాన్స్ కింద ముప్పై వేలు కిరణ్ కుమార్ అకౌంట్ కు వేశామని తెల్పారు.ఉద్యోగం వచ్చిన తర్వాత ఒక్కొక్కరు ఒకటన్నర లక్ష ఇచ్చేటట్లు మాట్లాడారని, ఈ విధంగా ఒక్కొక్కరి దగ్గర 30,000 నుండి మూడు లక్షల వరకు వసూలు చేసినట్లు తెలుస్తుంది. మూడవ పార్టీ ఎవరనేది మాకు తెలియదని,ఇతను ఉద్యోగాలు ఇప్పిస్తామని ఆరునెలలు చూశామని, ఆ తర్వాత మళ్ళీ వెళ్ళి అడుగగా ఇస్తామని చెప్పాడని, ఇలా సుమారు రెండు సంవత్సరాలు గడచినదని, ఎన్ని సార్లు ఫోన్లు చేసినా తీయకపోవడం తో పుదిపట్ల గ్రామపంచాయతీ, మిట్టూరు కు వెళ్ళి వాళ్ళ ఇంటిదగ్గర మాట్లాడితే పెద్దమనుషులు పదిహేను వేలు కట్టిస్తామని అన్నారు.ఆ తర్వాత అదికూడా ఇవ్వలేదని,మేము అందరం కూలీ,నాలీ చేసుకొని జీవనము సాగిస్తున్నామని,పోలీసులకు పిర్యాదు చేస్తే పోలీస్టేషన్లు,కోర్టుల చుట్టు తిరగలేక పోచున్నామని వారు వాపోయారు.అలాగే ఇతను అధిక రేట్లకు వడ్డీ వ్యాపారం చేస్తున్నాడని,నూటికి పదిరూపాయలు వడ్డీ తీసుకుంటున్నాడని,ఎవరైనా వడ్డీ కట్టకపోతే వాళ్ళు ఇచ్చిన చెక్కులు బౌన్స్ చేయిస్తాడని ఉద్యోగస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ విషయం పైన మా ప్రతినిధి చరవాణి లో సంప్రదించగా మా అడ్వకేటుతో మాట్లాడుకోండి,మీపైన చట్టబద్దంగా వెళ్తానని,నా ఫోటో పంపిస్తాను హెడి లెవల్ లో ఫోటో వేయండి అంటూ వ్యంగ్యం గా సమాధానం ఇచ్చాడు.బాదితులు మాత్రం మాకు పోలీసు కేసులు వద్దు మా డబ్బు మాకు ఇప్పించండి అంటూ కోరుకుంటున్నారు.ప్రస్తుతం బయటపడ్డవి ఇవే ఐతే బయటపడకుండా ఎన్ని మరుగున పడ్డాయోనని విమర్శలకు తావిస్తుంది.ఇతను ఇక్కడే ఇటువంటి మోసాలు చేశాడా లేక ఇంకా ఎక్కడైనా ఇటువంటి మోసాలు చేశాడా అని పోలీసులు ఈ సంఘటన పై సుమోటాగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.నిరుద్యోగుల ఉద్యోగ అవసరాలను ఆసరాగా చేసుకొని ఇలా ఉద్యోగాలు ఇప్పిస్తామని డబ్బువసూలు చేయడం ఎంతటి నేరమో నని,అతడి పైన వెంటనే ఐ.పి.సి 420 చీటింగ్ కేసునమోదు చేయాలని సెంటర్ ఫర్ ఆక్ట్స్ అండ్ రైట్స్ డెవలప్మెంట్ సంస్థ వ్యవస్థాపకులు ఉత్తరాది హరిప్రసాద్ డిమాండ్ చేశారు.

## మేరీ వృద్ధుల అనాధ ఆశ్రమంలో నిత్యావసర సరుకులు పంపిణీ



**నాయుడుపేట, మేజర్ న్యూస్:** సూళ్ళురుపేట నియోజక వర్గ శాసన సభ్యురాలు డాక్టర్ నెలవల విజయశ్రీ మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం ఆదేశాల మేరకు సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని ఓజిలి మండ లం అత్తివరం గ్రామానికి చెందిన పాల్చూరు పెద్ద చెంగయ్య యాదవ్ కుమారుడు పాల్చూరు అమరేంద్ర యాదవ్ ఆదివారం నాయుడు పేట మున్సిపాలిటీ పరిధిలోని మేరీ వృద్ధుల అనాధ ఆశ్రమానికి బియ్యం,నూనె పప్పులు,ఎర్రగడ్డలు చింతపండు వంటి నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు.వృద్ధుల ఆశ్రమ నిర్వహకుల కోరిక మేరకు కొత్త ఫ్రిడ్జ్ కొనుగోలు నిమిత్తం 12 వేల రూపాయల నగదును అందజే శారు.అనంతరం వృద్ధులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియ జేస్తూ స్వీట్లు పంచి పెట్టారు.ప్రతి ఏటా ఆశ్రమ నిర్వహణ కోసం 12 వేల రూపా యల నగదు అందజే స్తానని హామీ ఇచ్చారు.భవన నిర్మాణ స్లాబ్ కొరకు సిమెంట్ బస్తాలు కొనుగోలు చేసి ఇస్తానని తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ప్రార్థించే పెదవులకన్నా సేవ చేసే చేతులు మిన్న అనే మదర్ థెరీసా మాటల స్ఫూర్తితో తాను పేద లకు సాయ పడుతున్నట్లు తెలి పారు.గతంలో కారూరులో ఒక పేద విద్యార్థికి చదువుల నిమి త్తం ఆర్థిక సహాయం అందజే సినట్లు తెలిపారు.అదేవిధంగా కారూరు, నెమలపుడి గ్రామాల్లో రాములు వారి మందిరానికి వెంక టేశ్వర స్వామి గుడికి విరాళాలు అందజేశారు.మానవసేవే మాధ వ సేవ సూక్తిని ఆదర్శంగా తీసు కొని మానవు లకు సేవ చేస్తే భగ వంతునికి సేవ చేసినట్లే అన్న దృఢ సంకల్పంతో సామాజిక సేవలో తాను సైతం అంటూ ముందుకి వెళ్తున్నానని తెలిపా రు.ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి దాసరి నిరంజన్, టిడిపి నాయకులు బడుగు ప్రసాద్,శరత్ తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ జిల్లా అధ్యక్షుడు కాకాని గోవర్ధన్ రెడ్డిని సన్మానించిన నూతన అధ్యక్షులు



**నాయుడుపేట, మేజర్ న్యూస్:** సూళ్లూరుపేట నియోజక వర్గం మాజీ శాసన సభ్యులు కిలివేటి సంజీవయ్య ఆధ్వర్యం లో నియోజకవర్గంలో నూతనం గా ఎన్నికైన ఆరు మండలాల అధ్యక్షులు నాయుడుపేట, సూళ్లూరుపేట పట్టణ అధ్యక్షులు ఆదివారం నెల్లూరు నగరంలోని కాకాని గోవర్ధన్ రెడ్డి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలు వాలు కప్పి పుష్పగుచ్చాలు అందజేసి కృతజ్ఞతలు తెలియ జేశారు.సంజీవన్న సహకారంతో తమమీద ఎంతో నమ్మకం ఉంచి నూతన అధ్యక్ష పదవి బాధ్యత లు ఇచ్చినందుకు..అంతఃకరణ శుద్ధితో పనిచేసి కార్యకర్తల్లో నూతన ఉత్తేజాన్ని నింపుతామ ని తెలిపారు.ప్రభుత్వ వైఫల్యా లను ఎప్పటికీ అప్పుడు ఎండ గడుతూ ప్రజల పక్షాన పోరాడు తామన్నారు.కార్యకర్తలకు అండ గా ఉంటూ..కార్యకర్తల సమస్య ల పరిష్కార సాధన దిశగా కృషి చేసి..జగన్ మోహన్ రెడ్డి ఆశ యాలకు అనుగుణంగా పనిచేసి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండా ను ప్రతి గడపలోను రెపరెపలా డిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో నూతన అధ్యక్షులు కలికి మాధ వ రెడ్డి,ఓటూరు కిషోర్ యాదవ్ పాదర్తి హరినాథ్ రెడ్డి,వెల్లపాలెం కృపాకర్ రెడ్డి,అల్లూరు రాహుల్ రెడ్డి,కెలివి అర్ముగం, ఓబ్బు రత్నం వైసీపీ నాయకులు, కార్య కర్తలు తదితరులు పాల్గొన్నారు.





## సీఎం చంద్రబాబుకు స్వాగతం పలికిన వినుత కోటా

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** తిరుపతి పర్యటనకి విచ్చేసిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి రేణిగుంట విమానాశ్రయంలో శ్రీకాళహస్తి నియోజకవర్గ%శీ% జనసేన పార్టీ ఇంఛార్జి వినుత కోటా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలపడం జరిగింది.

## గురవయ్య భౌతికాయానికి నివాళులర్పించిన మధుసూదన్ రెడ్డి



**రేణిగుంట మేజర్ న్యూస్:** రేణిగుంట వైఎస్ఆర్సీపీ పట్టణ అధ్యక్షులు ప్రభాకర్ తండ్రి గురవయ్య పార్థివ దేహానికి పూల మాలా వేసి నివాళు లర్పించిన శ్రీకాళహస్తి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి. అనంతరం బియ్యపు మధుసూదన్ రెడ్డి పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్ కలిసి ఆయనకు, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.



## కాకాణికి కృతజ్ఞతలు తెలిపిన వెంకటరత్నం

**పెళ్లకూరు మేజర్‌న్యూస్ :** పెళ్లకూరు మండలం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా రెండో సారి నియమితులైన చెంబేడు గ్రామానికి చెందిన ఒబ్బు వెంకటరత్నం ఆదివారం మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, వైస్సార్సీపీ సీనియర్ నాయకులు కరణం రఘునాయుడుతో కలసి ఉమ్మడి నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. నెల్లూరు నగరంలోని కాకాణి గోవర్ధన్ రెడ్డి నివాసంలో వారు ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కాకాని గోవర్ధన్ రెడ్డికి శాలవాలు కప్పి,పూలమాలలు వేసి,సన్మానించి,కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం వెంకటరత్నం మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, ఎన్డీసీసీబీ మాజీ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి గార్ల సహకారంతో తమపై నమ్మకంతో పార్టీ నూతన అధ్యక్షులుగా నియమించిన పార్టీ అధిష్టానానికి ధన్యవాదాలు తెలియజేశారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలను సమన్వయం చేసుకొని పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తానని వెంకటరత్నం తెలిపారు.

## సత్యవేడు నియోజకవర్గ ప్రజలకు ముందస్తు సంక్రాంతి శుభాకాంక్షలు



**తిరుపతి బ్యూరో/సత్యవేడు, మేజర్ న్యూస్:** సంక్రాంతి పండుగ నేపథ్యంలో ముందస్తుగానే వైఎస్ఆర్సిపి సత్యవేడు నియోజకవర్గ సమన్వయకర్త నూకతోటి రాజేష్ సంక్రాంతి శుభాకాంక్షలు ప్రజలకు తెలిపారు. సంక్రాంతి అంటేనే అచ్చ తెలుగు పండుగని.. గ్రామానికి నూతన శోభను తెచ్చే పర్వదినమని.. మన సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే రోజని ఆయన అన్నారు. అంతేకాక, పల్లెల పండుగ.. రైతుల పండుగ.. మన పాడిపంటల పండుగ, ప్రజలు తమ స్వగ్రామాలకు వెళ్లి, తమ కుటుంబ, సాంస్కృతిక మూలాలకు విలువఇచ్చే పెద్ద పండుగని అయన అభివర్ణించారు. భోగి మంటలు.. రంగ వల్లులు, హరిదాసుల కీర్తనలు, గంగిరెద్దుల ఆటలు, గాలి పటాల సందళ్లు, పైరుపచ్చల కళకళలు, రైతు లోగిళ్లలో ధాన్యం రాశులు, పిండి వంటల ఘుమఘుమలు, బంధుమిత్రుల సందళ్లతో కనువిందు చేసే మనందరి పండుగ సంక్రాంతి అని పేర్కొన్నారు. ఈ సంక్రాంతి ప్రజలందరి జీవితాల్లో కొత్త వెలుగులు ఆనందం నింపాలని కోరారు.. తమ కుటుంబ సభ్యులతో కలిసి భోగి సంక్రాంతి కనుమ పండుగను ఉత్సాహంగా ఉల్లాసంగా జరుపుకోవాలని అయన ఆంకాంక్షించారు.

## ఎస్వీ యూనివర్సిటీ రెగ్యులర్ వైస్ ఛాన్స్లర్ బీసీలకు ఇవ్వాలి : కేతే నారాయణ

**తిరుపతి రూరల్ మేజర్ న్యూస్:** ఆదివారం నాడు నగరంలోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో బీసీ కులాల ఐక్యవేదిక రాష్ట్ర కన్వీనర్ కేతే నారాయణస్వామి అధ్యక్షతన బీసీల ఆత్మీయ సమావేశం జరిగింది. నారాయణస్వామి మాట్లాడుతూ దేశ మరియు రాష్ట్ర జనాభాలో బీసీలు 60 శాతం పైగా ఉన్నారని నామినేటెడ్ పదవుల్లో బీసీలకు సగం కేటాయించాలని త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా నియమించబోయే రెగ్యులర్ వైస్ ఛాన్స్లర్ పదవులలో బీసీలకు సగం కేటాయించాలన్నారు.



ముఖ్యంగా తెలుగుదేశం ప్రభుత్వంలో ఇప్పటివరకు బీసీలకు ఎస్వీ యూనివర్సిటీకి రెగ్యులర్ వైస్ ఛాన్స్లర్ను నియమించలేదు. బీసీ ప్రొఫెసర్లలో అర్హులైన వారిని గుర్తించి వైస్ ఛాన్స్లర్ గా నియమించాలని ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు మరియు విద్యాశాఖ మంత్రి లోకేష్ ను కోరారు. విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు నాగార్జున ఆచారి మాట్లాడుతూ బీసీల ఓట్ల తోనే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని బీసీలకు నామినేటెడ్ పదవులలో సముచిత స్థానం కల్పించాలన్నారు. జంగమ సేవా సమితి జిల్లా మహిళ అధ్యక్షురాలు వసంత మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో జంగమ కులస్తులందరూ కూటమి ప్రభుత్వానికి మద్దతు తెలిపారు అన్నారు. బీసీ సంఘర్షణ సమితి గౌరవ అధ్యక్షులు బుసగాని లక్ష్మయ్య యాదవ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి అర్హులైన బీసీలను గుర్తించి ప్రాధాన్యత కలిగిన నామినేటెడ్ పదవులను బీసీలకు ఇవ్వాలన్నారు. బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు అమర్నాథ్ మాట్లాడుతూ బీసీలకు ఎటువంటి ఇబ్బంది వచ్చిన సంక్షేమ సంఘం ముందుంటుందని తెలిపారు. సంఘర్షణ సమితి సభ్యులు కట్టమంచి చంద్రబాబు యాదవ్ మాట్లాడుతూ ఎస్వీ యూనివర్సిటీ వైస్ ఛాన్స్లర్ పదవి బీసీలకు వచ్చే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేద్దామన్నారు. బీసీ ఎంప్లాయిస్ జిల్లా నాయకులు సురేష్ మరియు గోపాల్ మాట్లాడుతూ బ్యాక్లాగ్ ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బీసీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పర్చూరు నారాయణ గౌడ్ మాట్లాడుతూ బీసీ విద్యార్థుల స్కాలర్షిప్లను నెలకు 5 వేలకు పెంచాలని విశ్వవిద్యాలయాల్లో పరిశోధన చేస్తున్న విద్యార్థులకు నెలకు 20000 ఫెలోషిప్ల మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో గాండ్ల సంగం నగర అధ్యక్షులు ఉమాపతి ,గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్, జంగమ సంఘం నాయకులు భరత్ ,సుబ్రహ్మణ్యం యాదవ్, నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.





## శ్రీ కపిలేశ్వరాలయంలో ముగిసిన తెప్పోత్సవాలు

**తిరుపతి బ్యూరో ,మేజర్ న్యూస్ :** తిరుపతి శ్రీకపిలేశ్వరస్వామివారి ఆలయంలో ఐదు రోజుల పాటు జరిగిన తెప్పోత్సవాలు ఆదివారం ఘనంగా ముగిశాయి. చివరిరోజు ఆదివారం రాత్రి శ్రీ చండికేశ్వర స్వామివారు, శ్రీచంద్రశేఖరస్వామివారు తెప్పలపై తొమ్మిది చుట్లు తిరిగి భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా టీటీడీ అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు అన్నమయ్య సంకీర్తనలు ఆలపించారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో దేవేంద్ర బాబు, ఏఈవో సుబ్బరాజు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ బాలకృష్ణ పాల్గొన్నారు.







